بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 5

సంచిక 27

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

02 జులై 2020, 10 జుల్ ఖాయిదా 1441, హి.ఖ 02 వఫా 1399, హి.శ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِكۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلَا تُؤۡتُوا السُّفَہَآءَ اَمۡوَالَکُمُ
الَّتِیۡ جَعَلَ اللّٰہُ لَکُمۡ قِیٰمًا
وَّارۡزُقُوۡہُمۡ فِیۡہَا وَاکۡسُوۡہُمۡ وَقُوۡلُوۡا
لَہُمۡ قَوۡلًا مَّعۡرُوۡفًا ○ (النساء:6)

“ మీకు ఆధారముగా ఉండ వలయునను అభిప్రాయముతో అల్లాహ్ మీకు ఇచ్చిన ఆస్తిని మూఢులకు అందజేయకుడు. వారికి దాని ఆస్తిలో నుండి భోజనము పెట్టుడు. వారికి వస్త్రముల నిమ్ము. వారికి హితోపదేశము చేయుడు. ” (నిసా: 06).

**స్థిరత్వమనే అంశమును సూఫిల పరిభాషలో సమర్పణ అని అంటారు. పైగా వారు ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ యొక్క అర్థాన్ని కూడ సమర్పణ అనే చేస్తారు. అనగా ఆత్మ, ఉత్సాహం, మరియు సంకల్పం అన్ని కేవలం అల్లాహ్ తాలా కొరకే అంకితమై పోవాలి. ఆపై తమ మనోభావాలను, కోరికలను అన్నింటిని నాశనం చేసుకోవాలి.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం**

పాపము యొక్క వాస్తవికత మరియు దాని నుండి రక్షించబడు మార్గాలు:

అల్లాహ్ తాలా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రళయ దినము వరకు ఆపై ప్రపంచము మొత్తానికి సంపూర్ణ మార్గదర్శకునిగా నియమించెను. కాని వారి జీవిత కాలపు సంఘటణలన్ని ఒక ఆచరణాత్మకమైన బోధనల సమూహాముగా చెప్పుకోవచ్చును. ఏ విధముగానైతే పవిత్ర ఖుర్ఆన్‌ను అల్లాహ్ తాలా యొక్క వాక్కులతో కూడిన గ్రంథముగా మరియు సృష్టి ధర్మమును అతని ఆచరణాత్మకమైన చట్టముగా చెప్పుకుంటామో అదే విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితము కూడ ఒక ఆచారణాత్మకమైన చట్టముగా చెప్పుకోవచ్చును. ఒక విధముగా పవిత్ర ఖుర్ఆన్ యొక్క బోధనల విశ్లేషణగా, వివరణగా చెప్పుకోవచ్చును. నాకు ముప్పై సంవత్సరాల వయస్సులోనే తెల్లని వెంట్రుకలు రావడం ప్రారంభించాయి. పైగా మా తండ్రిగారైన మిర్జా గారు కూడ అప్పటికి ప్రాణాలతోనే ఉన్నారు. తెల్లటి వెంట్రుకలను కూడ ఒక విధముగా మరణ సంకేతముగా చెప్పు కోవచ్చును. వృద్ధాప్యం వచ్చినదనుటకు కూడ చిహ్నముగా తెల్ల వెంట్రుకలనే చెప్పుకుంటారు. అప్పుడు మానవుడు మరణపు గడియలు సమీపంలోనే ఉన్నాయని అర్థం చేసుకుంటాడు. కాని విచారకరమైన విషయమేమనగా ఆ సమయంలో కూడ మానవుడు ఆవేదన చెందడం లేదు. విశ్వాసుడు ఒక పక్షితోగాని, జంతువులతో గాని ఉన్నత లక్షణాలను నేర్చుకుంటారు. ఎందుకనగా దేవుని స్పష్టమైన చట్టము అతని ముందు తెరవబడుతుంది. అల్లాహ్ తాలా ప్రపంచములో సృష్టించిన ప్రతి వస్తువు మానవుని శారీరక, ఆధ్యాత్మికమైన రెండు రకాల మనశ్శాంతికి కారకం అవుతుంది. నేను హజ్రత్ జునైద్ రహ్మాహుల్లాహ్‌తుల్లాహి గారి ప్రస్తావనలో ఇలా చదివాను. వారిట్లు వ్రాసారు: నేను పోరాడడంను పిల్లితో నేర్చుకున్నాను. ఒక వేళ మానవుడు చాలా సూక్ష్మ దృష్టితో చూసినచో జంతువులలో కూడ స్పష్టమైన ఉత్తమ గుణగణాలను గుర్తించవచ్చును. నా అభిమతం మేరకు పశు పక్షాదులన్ని ఒక సృష్టియే. వాటి అన్నింటి సమూహముగా మానవుడు పరిగణించ బడుతాడు. ఇదొక ప్రాణుల సమూహము. అందుకే మానవ జీవితాన్ని ఒక చిన్న ప్రపంచముగా పేర్కొనబడుతుంది. ప్రాణులన్నింటి విశిష్టతలన్ని మానవునిలో మమేకమై ఉన్నాయి. కావున మానవులందరి విశిష్టతలన్ని, ప్రత్యేకతలన్ని సంపూర్ణ స్థాయిలో మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంలో మమేకమై ఉన్నాయి. అందుకే వారు ప్రపంచమంతటికి సందేశహరులుగా అవతరించ బడ్డారు. మరియు సకల లోకాలకు కరుణామయుడిగా అవతరించబడ్డారు. ఇన్నక లఅల ఖుల్కిన్ అజీమ్ (అల్ ఖలమ్:5) నేను కూడ ఈ సంపూర్ణమైన విశిష్టతలతో కూడిన ఆ మహా పురుషుని వైపే చూచిస్తున్నాను. ఈ కోణంలోనే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవోపైతమైన గుణగణాలను గూర్చి ఆలోచించగలము. ఈ కారణం చేతనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పై ప్రవక్తుత్వ విశిష్టతలన్ని పూర్తిచేయబడ్డాయి. అందరు ఆమోదించబడు విషయమేమనగా ఏ వస్తువైన దాని ఉన్నత స్థాయికి చేరుకున్నప్పుడే అది సంపూర్ణ మవుతుంది. ఒక పుస్తకము దాని భావాలన్నింటిని స్పష్టముగా తెలియజేసినచో అది ఏ విధముగా పరిపూర్ణమైనదని చెప్పుకుంటావెూ అదే విధముగా సందేశహరుత్వం, ప్రవక్తృత్వం కూడ వాటి విశిష్టతలన్నింటిలో పరిపూర్ణ స్థాయికి చేరుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ముగిసాయి. ఖత్మే నబువ్వత్ యొక్క భావము కూడ ఇదే. ఎందుకనగా ఇదొక పరంపర. కొనసాగుతూ వచ్చింది. చివరికి పరిపూర్ణ స్థాయికి చేరుకొని ముగిసి పోయింది.

స్థిరత్వమే మానవుని పేరు ప్రతిష్టలు:

నేను ఈ విషయాన్ని కూడ తెలియజేయాలని భావిస్తున్నాను. అదేమనగా నేను తెలియజేస్తున్న స్థిరత్వమనే అంశమును సూఫిల పరిభాషలో సమర్పణ అని అంటారు. పైగా వారు ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ యొక్క అర్థాన్ని కూడ సమర్పణ అనే చేస్తారు. అనగా ఆత్మ, ఉత్సాహం, మరియు సంకల్పం అన్ని కేవలం అల్లాహ్ తాలా కొరకే అంకితమై పోవాలి. ఆపై తమ మనోభావాలను, కోరికలను అన్నింటిని నాశనం చేసుకోవాలి. కొందరు వ్యక్తులను అల్లాహ్ తాలా ఆకాంక్షలను, సంకల్పాలను తమ సంకల్పాలపై, ఉత్సాహేలపై ప్రాధాన్యతనిచ్చుకోరు. కావున అలాంటి వారు అనేక సందర్భాలలో ప్రపంచిక ఉత్సాహేకతలో, సంకల్పాలలో అసఫలీకృతతోనే ఈ ప్రపంచం నుండి వెళ్ళిపోతుంటారు. మా సోదరుడు మిర్జా గులాం ఖాదిర్ గారికి వ్యాజాలతోనే సమయం గడిచిపోయేది. వారు ఎంతగా అందులో లీనమై పోయారనగా చివరికి వారి ఆరోగ్యం చెడిపోవునంతగా ప్రభావితులై అసఫలీకృతతోనే ఈ ప్రపంచం నుండి పయణించడం జరిగింది.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 150-152)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక సందర్భమున ఇట్లు తెల్పినారు: అల్లాహ్ తఆలా నాకు ఒక వినమ్రపూర్వక, విశ్వసనీయత గల జమాఅత్‌ను అనుగ్రహించినందుకు నేను అతనికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఏ పని కోసమైన, మరేఉద్దేశము కొరకైన నేను వారిని పిలిచినచో వారు అతి వేగంగా, ఉత్సాహంగా ఒకరిని మించి మరొకరు తమ శక్తి, సామార్థ్యముల అనుగుణము మేరకు ముందుకు వస్తుంటారు. వారిలో ఒక సత్యత, వినమ్రత వున్నట్లుగా నేను చూస్తున్నాను.'

అల్ బదర్ పత్రిక సంపాదకులు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు అనారోగ్య కాలంను గురించి ఇట్లు వ్రాసిరి. ఈ రోజులలో అనేక మంది సేవకుల పరామర్శతతో కూడిన ఉత్తరములు అధికంగా వస్తున్నవి. పరామర్శతతో కూడిన ఉత్తరములు వ్రాస్తున్న వారందరి కొరకు దుఆ చేస్తున్నాని ఆయా ఉత్తరములు వ్రాస్తున్న గురించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ తెలిపారు.

1924వ సం॥లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని యూరప్ పర్యటనకు వెళ్ళిరి. స్టేషన్ మాస్టర్ అయిన బాబు సిరాజ్ దీన్ గారిట్లు వ్రాసిరి. నా యజమాని! మేము దూరమున్నాము. వివశులమైనాము. సాధ్యమైనచో మేము హుజూర్ పాదముల ధూళిగా మారేవారము. తద్వారా ఎడబాటును భరించవలసి వచ్చేది కాదు. యజమాని! నేను నాలుగు సంవత్సరముల నుండి శాంతి నియలము (ఖాదియాన్)నకు రాలేదు. కాని తలచినప్పుడు హుజూర్ పాదములను తాకవచ్చుననే నమ్మకముండెను. కాని ఇప్పుడు ఒక్కొక్క రోజు కష్టతరమగుతున్నది. పవిత్రమైన అల్లాహ్ హుజూర్‌ను త్వరగా క్షేమంగా, విజయము, సహాయముతో తిరిగి పంపుగాక!.

మూడవ ఖలీఫా కాలము వచ్చినది. అమెరికా నివాసురాలైన ఒక మహిళ సోదరి నయీమా లతీఫ్ వుండేవారు. వారికి ఖిలాఫత్, వర్తమాన ఖలీఫా పట్ల ఎంతో ప్రేమ ఉండేది. వర్తమాన ఖలీఫా పట్ల విధేతయకు మొదటి ప్రాధాన్యతనిచ్చేవారు. అమెరికాలో పర్యటిస్తుండగా ముసుగు ప్రాముఖ్యతను గూర్చిన అంశముపై హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహ ఒక విశ్వవిద్యాలయములో ప్రసంగించారు. ఆ ప్రసంగాన్ని విన్న వెంటనే ఆమె ముసుగు ధరించడం ప్రారంభించారు. ఆ కాలములో తమ ప్రాంతములో ఇస్లామీయ ముసుగులో కనిపించే ఏకైక మహిళగా ఆమే కనిపించేవారు.

అనంతరం హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహ్ కాలము వస్తుంది. ..ఆఫ్రీకాలో ఏర్పడిన అద్భుత మార్పులు మాజీ జీవిత సమర్పితుల వలన మరియు వారి త్యాగములు సంభవించినవని వారు తెలిపారు. అక్కడ కనిపిస్తున్న గొప్ప గొప్ప మార్పులు ఎంతో అద్భుతమైనవి. అక్కడి జమాఅతు సభ్యులు కూడ ఆ అద్భుతాలను సరిగా ఊహించలేరు.

ఎం.టి.ఏను గూర్చి కూడ నేను ఒక ప్రకటణ చేయదలిచాను. ...... మొత్తానికి మే 27అనగా ఖిలాఫత్ దినోత్సవం నుండి ఒక నూతన ఒరవడిలో ఈ చానల్స్ ప్రసారాలను ప్రారంభించడం జరిగింది. ...... మొత్తానికి ఈ వ్యవస్థ ద్వారా ప్రారంభించబడినవి. వాటిని గూర్చి నేను తెల్పుతాను. వివిధ ప్రాంతాల దృష్ట్యా 8 చానల్స్‌గా ఎం.టి.ఏను విభజించడం జరిగింది.

మొత్తానికి అల్లాహ్ తాలా ఈ వ్యవస్థను స్థాపించెను. కావున అల్లాహ్ తాలా ఇందులో శుభములు కల్గించును గాకా! ఈ ఎం.టి.ఏకు గతంలో కంటే ఎక్కువగా ఇస్లాం యొక్క స్వచ్ఛమైన సందేశాన్ని వ్యాపింపజేయు అవకాశంను కల్పించుగాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 29 మే 2020,(29 హిజ్రత్ 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక సందర్భమున ఇట్లు తెల్పినారు: అల్లాహ్ తఆలా నాకు ఒక వినమ్రపూర్వక, విశ్వసనీయత గల జమాఅత్‌ను అనుగ్రహించినందుకు నేను అతనికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఏ పని కోసమైన, మరేఉద్దేశము కొరకైన నేను వారిని పిలిచినచో వారు అతి వేగంగా, ఉత్సాహంగా ఒకరిని మించి మరొకరు తమ శక్తి, సామార్థ్యముల అనుగుణము మేరకు ముందుకు వస్తుంటారు. వారిలో ఒక సత్యత, వినమ్రత వున్నట్లుగా నేను చూస్తున్నాను."

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 336)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో గల ఈ సత్యత, వినమ్రపూర్వక, ప్రేమానురాగాల దృశ్యములను మనము చూచినాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అనుచరుల అనన్య సంఘటనలు ఇందుకు నిదర్శనములుగా గలవు. పాత అహ్మదీయుల కుటుంబాలలో ఇందు గూర్చిన కథనముల పరంపర కొనసాగుతున్నవి. మన లిటరేచర్, ఖలీఫాల ఖుత్బాలు, ఉపన్యాసములలో కూడ వీటి ప్రస్తావన లభిస్తుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో ఉన్న ఈ అనుబంధము, ఆయా కుటుంబీకులలో కొనసాగుతున్నది. క్రొత్తగా చేరిన వారిలో కూడ ఈ ఉదాహారణలు కనిపిస్తున్నాయి. కనిపించవలెను. కాని ఆ అనుబంధములు కేవలం ఆ కాలం నాటికే పరిమితం కాకూడదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేయబడిన అల్లాహ్ తఆలా వాగ్దానముల మేరకు క్రింది స్థాయి వరకు కూడ ఇంతే దృఢంగా కొనసాగవలెను. ఈ అనుబంధమే జమాఅత్ ఐక్యత, ఏకీకరణకు సూచిక, నమ్మకము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతో వస్సలాము అల్లాహ్ తాలాతో సమాచారము పొందిన తర్వాత తాను ఈ ప్రపంచమును వీడుచున్న వార్తను జమాఅత్ సభ్యులకు అందిస్తూ, వెంటనే అల్లాహ్ తఆలాతో పొందిన ఆ సమాచారము మేరకే జమాఅత్ సభ్యులకు సంతృప్తి కల్గించడం కొరకు ఖిలాఫత్ పరంపర మొదలగునని శుభవార్తను అందించారు. కావున హుజూర్ (అ) అల్ వసియ్యత్ అను పుస్తకములో ఇలా వ్రాశారు:

"నేను మీకు తెలిపిన ఈ విషయము వలన మీరు బాధ పడకుము. మీ హృదయములు ఆవేదన చెందకూడదు. ఎందుకనగా మీరు ద్వితీయ శక్తిని కూడ దర్శించుట అనివార్యము. దాని రాక మీ కొరకు ఉత్తమము. ఎందుకనగా అది శాశ్వతమైనది. పైగా ప్రళయదినము వరకు కొనసాగునట్టిది. కాని నేను వెళ్లిపోనంత వరకు ఆ ద్వితీయ శక్తి రాలేదు. కనుక నేను వెళ్లిపోయినప్పుడు ఆ ద్వితీయ శక్తిని అల్లాహ్ తఆలా మీ కొరకు పంపును. అది సదా మీకు తోడుండును. బరాహీనె అహ్మదియ్య (పుస్తకము)లో అల్లాహ్ తఆలా వాగ్దానము వున్నది. ఆ వాగ్దానము నా గురించి కాదు. అది మీ గురించి చేయబడెను. అనగా అల్లాహ్ తఆలా ఇట్లనెను. నీ అనుయాయుల ఈ జమాఅత్‌కు నేను ప్రళయ దినము వరకు ఇతరులపై విజయము నొసంగెదను."

(రిసాలా అల్ వసియ్యత్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 305-306)

కావున అల్లాహ్ తఆలా ఈ వాగ్దానము మేరకు హుజూర్ (అ) మరణము తర్వాత ఖిలాఫత్ వ్యవస్థ ప్రారంభమయ్యెను. వర్తమాన ఖలీఫాకు సంస్థ సభ్యులకు మధ్య సత్యత, వినమ్రపూర్వక, ప్రేమానురాగాల అనుబంధము లేనంత వరకు కేవలం వ్యవస్థ ప్రారంభమవడం ఎలాంటి ప్రాధాన్యతను సంతరించుకోదు. ఈ అనుబంధమును అల్లాహ్ తఆలాయే పుట్టించును. ఏ మానవుని అనుబందము, ఏ మానవ ప్రయత్నము ఈ సంబంధమును పుట్టించలేదు, స్థిరపర్చలేదు. జమాఅత్ ఐక్యత, ఏకీకృతము, అభివృద్ధికి ఈ సంబంధమే ఆధారము. అల్లాహ్ తఆలా వాగ్దానము పూర్తి అగుటకు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు అల్లాహ్ తఆలా సహాయ సహకారాలు అందుటకు, అహ్మదియ్య సంస్థ నిజమైనదనుటకు నిదర్శనము. ఖిలాఫత్ పట్ల అనుబందము గల జమాఅత్ సభ్యులలో పాత అహ్మదీయులున్నారు, క్రొత్తగా చేరినవారు కూడ వున్నారు, నవయువకులు వున్నారు, పిల్లలు మరియు స్త్రీలు కూడ వున్నారు, వర్తమాన ఖలీఫాను ఎన్నడు చూడని సుదూర ప్రాంతాల అహ్మదీయులు అందరు కూడ ఉన్నారు. వీరందరు వినయము, విధేయతలో ముందున్నారు, ముందడుగు వేయుటకు ప్రయత్నిస్తున్నారు. వర్తమాన ఖలీఫా సందేశము అందినప్పుడు దానిని ఆచరించుటకు ప్రయత్నిస్తారు. ప్రేమ, అభిమానము ను వీరు వ్యక్తపరచినప్పుడు ఆశ్చర్యము కలుగుతుంది. అల్లాహ్ తఆలా వాగ్దానము పూర్తగుటకు ఇవన్ని ఆచరణాత్మక సాక్ష్యములు. జమాఅత్ ప్రగతి కూడ ఈ అనుబంధముతోనే ముడిపడి వున్నది. జమాఅత్ సభ్యులకు ఖిలాఫత్ పట్ల వున్న అనుబంధము, వర్తమాన ఖలీఫాకు జమాఅత్ పట్ల వున్న అనుబంధము అల్లాహ్ తఆలా సహాయ సహకారాలకు నిదర్శనము. ఇవి కేవలం నోటి మాటలు మాత్రమే కావు. అహ్మదీయులు ప్రదర్శించిన ఈ సంఘటనలు వేలాది, లక్షలాదిలో గలవు. ఈ సంఘటనలను క్రోడీకరించినచో అనేక పెద్ద సంపుటిలు సిద్ధమగును.

కావున జమాఅత్ సభ్యులకు వారి వారి వర్తమాన ఖలీఫాతో అన్ని కాలములలో ఉన్నటువంటి, నేటికి కొనసాగుతున్నటు వంటి అనుబందములలో కొన్ని సంఘటనలు, మనోభావాలు, అభిప్రాయాలను నేనిప్పుడు ప్రస్తావింతును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మృతి చెందిన తర్వాత మొదలైన ఈ అనుబందముల పరంపర 112 సంవత్సరములు గడిచినను నేటికి అలాగే కొనసాగుతున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మృతి చెందిన తర్వాత ఈ సంస్థ అంతమైపోవునని వ్యతిరేకులు భావించారు. కాని సంస్థ సభ్యులలో ఈ సత్యత, వినమ్రత, ప్రేమానురాగాల బంధము ఖిలాఫత్‌తో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో పెరుగుతూనే పోతున్నది. ఇలా పెరగవలసిందే. ఎందుకనగా ఇది హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారము కొనసాగుచున్నది. ఏది ఏమైనప్పటికి ఇప్పుడు నేను కొన్ని సంఘటనలను ప్రస్తావించెదను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ (మొదటి ఖలీఫా) నుండి ప్రారంభిస్తాను. ఒకట్రెండు సంఘటనలను ముందుగా తెలుపెదను.

అల్ బదర్ పత్రిక సంపాదకులు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు అనారోగ్య కాలంను గురించి ఇట్లు వ్రాసిరి. ఈ రోజులలో అనేక మంది సేవకుల పరామర్శతతో కూడిన ఉత్తరములు అధికంగా వస్తున్నవి. పరామర్శతతో కూడిన ఉత్తరములు వ్రాస్తున్న వారందరి కొరకు దుఆ చేస్తున్నాని ఆయా ఉత్తరములు వ్రాస్తున్న గురించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ తెలిపారు. సంపాదకులు ఇట్లు వ్రాసిరి. అభిమానులు తమ ప్రేమను విచిత్ర రూపంలో వ్యక్తపరుస్తున్నారు. వాటిలోని కొన్ని ఉత్తరముల పంక్తులను ఉదాహరణగా పొందుపరుస్తున్నాను.

హకీమ్ ముహమ్మద్ హుసేన్ ఖురైషీ గారిట్లు వ్రాసిరి. నేనొక రోజు అల్లాహ్ తఆలా ఆస్థానములో ఇట్లు వేడుకొన్నాను. ఓ అల్లాహ్! ఒక పరిమిత ప్రాంతం వరకే హజ్రత్ నూహ్ (అ) జీవిత అవసరముండెను. కాని నేటి కాలపు అవసరాలు నీకు బాగుగా తెలుసు. కావున మా విన్నపమును ఆమోదించి మా ఇమామ్‌కు నూహ్ (అ) లాంటి జీవితము ప్రసాదించుము.

మరల ఒక సోదరులు అనగా పంజాబ్ వాస్తవ్యులైన ముహమ్మద్ హసన్ గారు మద్రాస్ నుండి ఇలా వ్రాసిరి. హుజూర్ గారికి స్వస్థత చేకూరిందనే వార్త చదివినప్పుడు నాకు కలిగిన ఆనందము నా పోషకుడు, దయామయుడైన అల్లాహ్‌కు మాత్రమే తెలుసు. (సేకరణ: అల్ బదర్, తేది, ఫిబ్రవరి 16, 1911, పుట 2, సంపుటి 10, సంచిక 16)

మరల సంపాదకులు గారిట్లు వ్రాసిరి. ప్రేమ ఎంతో విచిత్రమైనది. మన ఒక మిత్రులు మియాం ముహమ్మద్ బఖ్ష్ గారు ఆస్ట్రేలియా దేశములో వ్యాపారము చేస్తున్నారు. తమ ఒక లేఖలో ఇలా వ్రాశారు. ఖాదియాన్ నుండి వెలువడే పత్రికలో వ్రాసే ముఖ్యాంశములలో కేవలం ఖలీఫతుల్ మసీహ్ అనే పదములు మాత్రమే వుండకూడదు. ముఖ్యాంశములోనే ఖలీఫతుల్ మసీహ్ ఆరోగ్యము గురించి సూచించే పదములు వుండవలెను. ఎందుకనగా బదర్ తెరువగానే అన్నిటికంటే ముందు ఈ ముఖ్యాశములలోని పదములనే మా ఉత్సాహభరిత చూపులు వెతుకుతాయి. లోపలి పేజీలు చదవక ముందే ఇదే ముఖ్యాంశములో మాకు సంతృప్తి కలిగించే కొన్ని పదములు వుండవలెను. మరల సంపాదకులు ఇట్లు వ్రాస్తున్నారు. కావున మేము మా మిత్రుని వినమ్రతను గౌరవనీయ దృష్టితో చూస్తున్నాము. వారి అభీష్టము మేరకు మేము ముఖ్యాంశములు వ్రాయుటకు ప్రయత్నించెదము."(అల్ బదర్, తేది ఎప్రిల్ 6, 1911, సంపుటి 1, సంచిక 22-23, పుట 1)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరొక అనుచరులు హజ్రత్ అబ్దుల్లాహ్ గారు ఖేవ బాజ్వ నుండి వ్రాస్తున్నారు. వారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ సత్సంగములో కూర్చొని వున్నప్పుడు వారు నాకు ఏదైనా ఒక ఉపదేశము చేయండని వేడుకొనిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ ఇట్లనిరి. చేయవలసిన ఏదేని పని మీరు చేయలేదని నేను భావించను. వారిట్లనిరి. మౌల్వీ గారు. చేయవలసిన ఏదేని పని మీరు చేయలేదని నేను భావించను. ఇప్పుడు ఖుర్‌ఆన్ హిఫ్జ్ (కంఠస్థము) చేయుటయే మిగిలినది. కనుక హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజి మాట విని సుమారు 65 సం॥ల వయసులో వారు పవిత్ర ఖుర్‌ఆన్ కంఠస్థం చేయడం మొదలు పెట్టి ఇంత వయసులో సైతం వారు హాఫిజె ఖుర్‌ఆన్‌గా మారారు. (సేకరణ: అల్ ఫజల్ దినపత్రిక, డిసంబర్ 8, 2010, ఆధారము అల్ ఫజల్ ఖాదియాన్ ఎప్రిల్ 19, 1947).

ఏదో ఒక రకంగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ ఆదేశమును పాటించాలని, దానిని ఆచరించాలని వారికి శ్రద్ధ వుండెను.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజి హయాంలో షుద్ధీ ఉద్యమము పుంజుకున్నప్పుడు పరిస్థితిని గమనించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఎంతో కలత చెందిరి. వారు అదే సంవత్సరం అనగా 1923 మార్చి 9నాటి ఖుత్బాలో అహ్మదీయులు తమ స్వంత ఖర్చులపై మల్కానా ప్రాంతానికి వెళ్లి ఆయా ప్రాంతాలలో ఇస్లాంను విడిచిన వారిని తిరిగి ఇస్లాంలో చేర్చు ప్రణాళికను సంస్థలో ప్రవేశపెట్టిరి. ఈ పిలుపును జమాఅత్ ఎంతో విధేయతతో స్వీకరించెను. గొప్ప విద్యావంతులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారస్తులు అనగా అన్ని శ్రేణులకు చెందిన అభిమానులు ఆయా ప్రాంతాలను సందర్శించి ప్రచారము చేపట్టిరి. వారి ప్రయత్నముల వలన వేలాది మంది






మరల దైవ ఏకత్వ కలిమా (వాక్యము)ను చదివిరి. ఒక పెద్ద వయస్సులైన ఖారి నయాముద్దీన్ బంగాలీ గారు ఒక రోజు హుజూర్ సమావేశములో ఉపస్థితులై వుండగా అనుమతి తీసుకొని ఇట్లనిరి. నా కుమారులు జిల్లుర్రహ్మాన్, మతీవుర్రహ్మాన్ బి.ఏ.విద్యార్థి నాతో ఇట్లనిరి. కాదు. నేను అంచనా వేసుకున్నాను. నిన్న హుజూర్ రాజ్‌పూత్ ప్రాంతమునకు వెళ్లి ప్రచారము చేయుటకు జీవితమును సమర్పించాలని పిలుపునిచ్చిరి. అక్కడ వుండుటను ప్రవేశపెట్టిన నిబంధనలతో వారు తమను తాము హుజూర్ చేతిలో సమర్పించుకున్నచో వారి వృద్ధ తండ్రిని అయిన నాకు బాధ కలుగునని వారికి (అనగా నా కుమారులకు) ఆలోచన వచ్చి ఉండవచ్చును. కాని నేను హుజూర్ సమక్షములో అల్లాహ్ తఆలాను సాక్షిగా చేసి చెప్తున్నాను. వీరిద్దరు దైవ మార్గములో సేవలందిస్తు హతమైనను నేను ఇందు వలన ఒక్క కన్నీరు కూడ కార్చకుండా అల్లాహ్ తఆలాకు కృతజ్ఞత తెలుపుకొందును. వీరిద్దరే కాక నా మూడవ కుమారుడు మహ్‌బూబుర్రహ్మాన్ కూడ ధార్మిక సేవ చేస్తూ హతమైనచో, ఇంకా నాకు పది మంది కుమారులున్నను వారు కూడ మృతి చెందినచో నేను ఎలాంటి దుఃఖమును ప్రదర్శించను. బదులుగా హుజూర్‌తో పాటు జమాఅత్ సభ్యులు కూడ జజాకల్లాహ్ అని చెప్పారు.

(సేకరణ అల్ ఫజల్ మార్చి 15, 1923, పుట 11)

1924వ సంవత్సరములో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని యూరప్ పర్యటనకు వెళ్ళిరి. అది తాత్కాలిక ఎడబాటు అయినను అది సంస్థ సభ్యులను కలవర పెట్టించెను. దీనిని ఒక కథనము ద్వారా అంచనా వేయవచ్చును. స్టేషన్ మాస్టర్ అయిన బాబు సిరాజ్ దీన్ గారిట్లు వ్రాసిరి.

నా యజమాని! మేము దూరమున్నాము. వివశులమైనాము. సాధ్యమైనచో మేము హుజూర్ పాదముల ధూళిగా మారేవారము. తద్వారా ఎడబాటును భరించవలసి వచ్చేది కాదు. యజమాని! నేను నాలుగు సంవత్సరముల నుండి శాంతి నియలము (ఖాదియాన్)నకు రాలేదు. కాని తలచినప్పుడు హుజూర్ పాదములను తాకవచ్చుననే నమ్మకముండెను. కాని ఇప్పుడు ఒక్కొక్క రోజు కష్టతరమగుతున్నది. పవిత్రమైన అల్లాహ్ హుజూర్‌ను త్వరగా క్షేమంగా, విజయము, సహాయముతో తిరిగి పంపుగాక!. (ఫజలే ఉమర్ జీవిత చరిత్ర, సంపుటి 5, పుట 475)

ఈ ప్రేమను ఎవరు పుట్టించారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజి ఇట్లనిరి:

ఒక నవయువకుడు గత సంవత్సరం నా పిలుపును వినెను. అతడు సర్గోధా జిల్లా నివాసి. ఆ నవయువకుడు పాస్‌పోర్ట్ లేకుండానే అఫ్ఘానిస్తాన్ చేరుకున్నడు. వారిట్లనిరి. వర్తమాన ఖలీఫా ఆదేశము ఇది. ఒక సంబధము గలదు. దానిని ఆచరించుట తప్పనిసరి. ప్రచారము గురించి పిలుపునివ్వబడెను. విని అఫ్ఘానిస్తాన్ చేరుకొని ప్రచారము మొదలు పెట్టెను. అతని వద్ద పాస్‌పోర్ట్ కూడ లేకుండెను. ప్రభుత్వము అతనిని బంధించి కారాగారములో పడ వేసెను. అతడు అక్కడ ఖైదీలకు, అధికారులకు ప్రచారము చేయడం మొదలు పెట్టెను. అక్కడున్న అహ్మదీయులతో కూడ పరిచయం ఏర్పడెను. కొందరిని అతడు ప్రభావితం చేసెను. ఇతడు కారాగారములో కూడ ప్రభావితం చేస్తున్నాడని తుదకు అధికారులు నివేదిక పంపారు. ముల్లాలు హత్యచేయాలని తీర్పునిచ్చిరి. ఇతడు ఆంగ్లేయుల పౌరుడు, ఇతనిని మనము హత్య చేయలేమని ఒక మంత్రి సూచించెను. చివరికి ప్రభుత్వము తన రక్షణలో అతనిని భారత్‌నకు పంపించెను. హజ్రత్ ఖలీఫా సాని ఇట్లు వ్రాసిరి. చాలా నెలల తర్వాత అతడు తిరిగి వచ్చెను. అతనికి ఎంత సాహసము వున్నదనగా నేను అతనితో ఇట్లంటిని నువ్వు తప్పు చేశావు. నువ్వు వెళ్లుటకు ఇంకా అనేక దేశములుండెను. అక్కడ బంధించకుండానే ప్రచారము చేయగలవు. అతడు వెంటనే ఇట్లనెను. ఇప్పుడు మీరే ఒక దేశము పేరు చెప్పండి నేను అక్కడికి వెళ్తాను. ఆ నవయువకుని తల్లి సజీవంగా వుంది. కాని అతడు తన తల్లిని కలవకుండానే మరో దేశానికి వెళ్లుటకు కూడ సిద్ధంగా వుండెను. కాని నేను చెప్పినందుకు అతడు తల్లితో కలిసేందుకు వెళ్తున్నాడు. హజ్రత్ ఖలీఫా సాని ఇట్లనిరి. అఫ్ఘానిస్తాన్ నుండి వచ్చిన ఈ పంజాబీ యువకుని వలె ఇతర యువకులు కూడ వున్నచో కొంత కాలములోనే ప్రపంచ రూపు రేఖలు మారవచ్చును.

(అహ్మదియ్య చరిత్ర, సంపుటి 8, పుట44).

సీరియా నివాసులైన ఒక మిత్రులు ముహమ్మద్ అష్షవా గారుండిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు సీరియాలో పర్యటించి నప్పుడు వారితో కలిసి లెబనాన్ వెళ్లుటకు అతను అనుగ్రహము పొందెను. వారు చాలా మంచి న్యాయవాదులు. ఖిలాఫత్ పట్ల వారు దృఢమైన సంబంధము కలిగి వుండిరి. న్యాయవాది అయినందున ప్రతి పని ఆధార భరితముగా వుండాలని భావించేవారు. కాని వర్తమాన ఖలీఫా ఇలా చెప్పారని వారికి చెప్పినప్పుడు ఎదురు మాట్లాడే వారు కాదు. ఆదేశము వచ్చినచో ఇదే తీర్పు అని వారనేవారు. వారు ఇటువంటి సంబంధము కలిగివుండిరి.

(ఖుత్బా జుమా తేది అక్టోబర్ 23, 2009, ఖుత్బాతే మస్రూర్ సంపుటి 7, పుట 503-504)

మూడవ ఖలీఫా కాలము వచ్చినది. అమెరికా నివాసురాలైన ఒక మహిళ సోదరి నయీమా లతీఫ్ వుండేవారు. వారికి ఖిలాఫత్, వర్తమాన ఖలీఫా పట్ల ఎంతో ప్రేమ ఉండేది. వర్తమాన ఖలీఫా పట్ల విధేయతకు మొదటి ప్రాధాన్యతనిచ్చేవారు. అమెరికాలో పర్యటిస్తుండగా ముసుగు ప్రాముఖ్యతను గూర్చిన అంశముపై హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహ ఒక విశ్వవిద్యాలయములో ప్రసంగించారు. ఆ ప్రసంగాన్ని విన్న వెంటనే ఆమె ముసుగు ధరించడం ప్రారంభించారు. ఆ కాలములో తమ ప్రాంతములో ఇస్లామీయ ముసుగులో కనిపించే ఏకైక మహిళగా ఆమే కనిపించేవారు. (ఖుత్బాతే మస్రూర్, సంపుటి 12, పుట 605, ఖుత్బా జుమా అక్టోబర్ 3, 2014)

వర్తమాన ఖలీఫా ఆదేశమనే ఆవేదన ఆమేకు ఉండేది. ఈ సంబంధమును నిర్వర్తించాలని, బైఅత్ చేసినందున ఈ ఆదేశమును పాటించాలని వారు భావించేవారు.

జిల్లా ఖానేవాల్ నివాసులైన నజీర్ అహ్మద్ సానూల్ గారు ఒక సంఘటన వినిపించారు. ఒక వినమ్రపూర్వక అహ్మదీయులైన గౌ॥ ముఖ్తార్ అహ్మద్ ఆఫ్ బాగడ్‌సర్గానా వారి సంఘటన ఇట్లు వినిపించారు. 1974 సం॥లోని పరిస్థితులలో వ్యతిరేకులు వీరిని చాలా కాలము వరకు ఇబ్బందులకు గురి చేశారు. అత్యంత ఉత్సాహభరిత ప్రచారకులు అయినందున బంధువులు కూడ వీరిని తీవ్రంగా ప్రతిఘటించారు. వీరిని పూర్తిగా సామాజిక బహిష్కరణకు గురి చేశారు. అయినను వారు గతము కంటే ఎక్కువగా తమ విశ్వాసమును పెంపొందించుకొన్నారు. ఈ విశిష్ట లక్షణము వలన వారు పరిచయస్తులను పెంచుకొనిరి. వ్యతిరేకులు కూడ తమ వ్యతిరేక కార్యకలాపాలను పెంచసాగిరి. శత్రువుల దుష్టత్వంలు పెరిగి పోవుచుండెను. తమ పిల్లల విద్యాభ్యాసం కొరకు, శాంతియుత వాతవరణంలో వారిని పెంచి పోషించు కొనుటకై తమ వ్యవసాయ భూమిని విక్రయించి రబ్వా చేరుకకున్నారు. ఆపై ఆ ప్రాంతములో కొంత భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయము మొదలు పెట్టారు. . హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్‌తో భేటి అయినప్పుడు బాగడ్‌సర్గానా గ్రామములోని భూమిని విక్రయించి రబ్వాకు సమీపములో కొంత భూమిని కౌలుకు తీసుకొని పంట వేశానని చెప్పిరి. ఆయా ప్రాంతమును ఖాళీగా వదులకూడదనే ఉద్దేశముతో హుజూర్ ఈ విషయమును ఇష్టపడలేదు. వారు దానిని వెంటనే పాటించిరి.

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

భూ యజమానితో కౌలు నగదును తిరిగి ఇవ్వాలని కోరగా. అతడు నిరాకరించెను. అయినా కూడ ఎదిగిన పంటను, ఇచ్చిన కౌలు నగదును వదిలి తమ స్వంత ప్రాంతమైన బాగడ్‌సర్గానాకు చేరుకొని, తాను విక్రయించిన భూమిని అధిక ధర చెల్లించి మరల తిరిగి కొనుగోలు చేశారు. అనంతరం హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహ వద్దకు చేరుకొని మీ ఆదేశమును పాటించానని విన్నవించుకున్నారు. బదులుగా హుజూర్ రహిమహుల్లాహ్ కూడ సంతృప్తిని వ్యక్తపరచిరి. మెహెర్ గారు సైతం ఈ విషయము పట్ల చాలా హర్షమును వ్యక్త పరిచారు.

(అల్ ఫజల్ దిన పత్రిక, మే 10, 2010, పుట 5)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ ఒక సారి తమ ఒక ఖుత్బాలో ఇట్లు తెలిపిరి. నేను 1970 సం॥లో ఆఫ్రికాలో పర్యటించాను. అక్కడున్న మన ముబల్లిఘ్ గారు నాకు ఇబ్బంది కలిగించే విధంగా కార్యక్రమము ఏర్పాటు చేసెను. ఎందుకనగా నేను వంద (100) మైళ్ల దూరము ప్రయాణించి ప్రజలతో కరచాలనం చేయలేని సమయమున అక్కడకు చేరుకొన్నాను. వంద మైళ్ల దూర ప్రయాణము వలన ఇబ్బంది లేకుండెను. కాని అక్కడి జమాఅత్ సభ్యులతో కరచాలనం చేయలేనంత చిన్న కార్యక్రమమును ఏర్పాటు చేసినందున బాధనిపించినది. ఎందుకనగా విదేశీ క్రైస్తవులు పాల్గొంటున్న ఒక సమావేశములో హుజూర్ ఉపన్యాసము చేయవలసి వుండెను. ఇట్లనిరి. నేను ఉపన్యాసము చేశాను, ప్రశ్నోత్తరాలు జరిగినవి. ఫలితముగా చాలా ఆలస్యమైనది. చాలా సమయము గడిచిపోయినందున ఇప్పుడు కరచాలన కార్యక్రమమును ఏర్పాటు చేయడం సాధ్యము కాదని మన ముబల్లిఘ్ గారు ప్రకటించారు. హుజూర్ ఇట్లనిరి. తమ జీవితంలో మొదటి సారిగా అహ్మదియ్యా జమాఅత్ ఖలీఫాను కలవాలని తాపత్రయ పడుచున్న వారి వద్దకు నేను వెళ్లివుంటిని. వారికి మరల ఎప్పుడు అవకాశము లభించునో తెలియదు. ఈ ప్రకటన చేసినను వారు కరచాలనం కొరకు ఎగబాకిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహ ఇట్లనిరి. స్థానిక ప్రజలు నా ప్రైవేట్ కార్యదర్శిని, ఇతర అంగరక్షకులను తోసి వేయగా వారెక్కడ పడి పోయారో తెలియడం లేదు. ప్రజలు ఆత్రుతతో కరచాలనం చేయడం మొదలు పెట్టారు. ఇట్లనిరి. కరచాలనం మొదలైనది. కాని కరచానలం సాధారణంగా లేకుండెను. ప్రతి ఒక్కరు నా చెయ్యి పట్టుకొని వదిలి పెట్టేవారు కాదు. నా ముఖమును చూస్తు నా చెయ్యిని వదిలి పెట్టేవారు కాదు. ప్రక్కన వున్న వ్యక్తి నిరీక్షిస్తుండేవారు. ఈ సంఘటన పాతిక సార్లు జరిగినది. తుదకు భరించలేక ప్రక్కనున్న వ్యక్తి అతని చెయ్యి పట్టుకొని ఒక చేతితో నా చెయ్యి పట్టుకొని మొదటి వ్యక్తిని పంపించి తాను స్వయంగా కరచాలనం చేసేవాడు. అతడు కూడ చెయ్యి విడిచిపెట్టేవాడు కాదు. తర్వాత వచ్చే వ్యక్తి కూడ అలాగే చేసేవాడు. హుజూర్ ఇట్లనిరి. అతి కష్టంగా మేము అక్కడి నుండి బయలు దేరాము. మన వారికి ఈ విషయము అనగా ఖిలాఫత్ పట్ల జమాఅత్ సభ్యులకున్న అనుబంధము గురించి తెలుసు. కాని ఇతరులకు తెలియజేయడానికి నేను తెల్పుచున్నాను. నన్ను ఎన్నడు చూడనివారు, నా స్థితిగతుల గురించి తెలియని అధికులు కరచాలనం కొరకు ఇలా ఎగబాకే విధముగా ఐదారు వేల మైళ్ల దూరాన వున్న ప్రజలలో ఇటువంటి ప్రేమ ఏదో నా స్వంత విశిష్టత వలన కలిగినదని భావించుటకు నేను పిచ్చివాడిని కాదు. ఇది అల్లాహ్ తఆలా పుట్టించిన ప్రేమ. (ఖుత్బాతే నాసిర్, సంపుటి 6, పుట 548, జుమా ప్రసంగం అక్టోబర్ 22, 1976)

అనంతరం హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్రాబె రహిమహుల్లాహ్ కాలము వస్తుంది.

ఆఫ్రికాలో ఏర్పడిన అద్భుత మార్పులు మాజీ జీవిత సమర్పితుల వలన మరియు వారి త్యాగములు సంభవించినవని వారు తెలిపారు. అక్కడ కనిపిస్తున్న గొప్ప గొప్ప మార్పులు ఎంతో అద్భుతమైనవి. అక్కడి జమాఅతు సభ్యులు కూడ ఆ అద్భుతాలను సరిగా ఊహించలేరు. ఆయా దేశాలలో ఆశ్చర్యకరమైన మార్పు ఏర్పడినది. అహ్మదియ్యత్ పట్ల మా జాతిలో ఇంత ప్రేమ, సానుభూతి పెరిగిపోవునని, సందేశము అందించుటకు ఇంతగా సిద్ధమగునని మేము కూడ ఊహించలేదని అనుభవజ్ఞులైన కొందరు వ్యక్తులు, తమ దేశ ప్రభుత్వములో పలుకుబడిన వ్యక్తులు నాతో చెప్పారు. వారిట్లనిరి. ఒకరు నాకిట్లు చెప్పిరి. వారి పేరు తెలుపుట సమంజసము కాదు, వారి దేశము పేరు కూడ చెప్పుట మంచిది కాదు. వారు నాతో ఇట్లనిరి. ఇక్కడ ఏం జరుగుతున్నదో నాకేమి అంతుపట్టడం లేదు. అహ్మదియ్య జమాఅత్ ఖలీఫాకు ఇంతటి సేవలందించు అనుగ్రహము మా జాతికి లభించునని నేనెన్నడు ఊహించ లేదు. నా ఊహలో కూడ ఇలాంటి ఆలోచనలు లేకుండెను. నేనిక్కడ చూచిన దృశ్యాలు సాధారణముగా ప్రభుత్వాధికారుల విషయంలో కనిపిస్తుంటాయి. కాని అది కూడ ప్రాపంచిక రూపంలో కనిపిస్తుంటాయి. వారి విషయంలో కాకుండా మరెవరి విషయంలో ఇలాంటి వ్యవహారమును చూడలేదు. ఇంకా వారిట్లు తెలిపిరి. ఇందులో మా జమాఅత్ ప్రమేయము ఏమియును లేదు. జరుగుతున్నదంత దైవికంగా జరుగుతున్నది. ఆశ్చర్యకరంగా జరుగుతున్నది.

(ఖుత్బాతే నాసిర్, సంపుటి 7, పుట 134-135)

ఇదంత అల్లాహ్ తఆలా పుట్టించనదే. మరల హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ ఒక సందర్భములో పాకిస్తాన్ గూర్చి ప్రస్తావించుతూ, కొన్ని చెడులను చూచిస్తూ ఇలా అన్నారు:

పాకిస్తాన్‌లో కొన్ని చెడు అలవాట్లు గలవు. ఉదా॥ వీడియో క్యాసెట్‌ను అసాంఘీక విధానములో ఉపయోగించడం వంటివి ప్రారంభించారని హెచ్చరించారు. నేను ఒక జుమా ప్రసంగంలో ప్రకటణ చేశాను. వారిట్లు తెల్పుచున్నారు. నేను ఒక జుమా ప్రసంగంలో ప్రకటణ చేశాను. కొన్ని చెడు అలవాట్లు అలవర్చుకుంటున్నారు. వాటి వలన జాతి లక్షణాలన్ని నాశనమైపోతాయి. పైగా గృహాల ప్రశాంతత కూడ నాశనమవుతుంది. భార్య భర్తల అనుసందాన పరంపర తెగిపోతుంది. వారి అనుబంధములో దూరములు, వ్యత్యాసములు ఏర్పాడుతాయి. కావున ఈ అలవాట్లను ఏమాత్రం వ్యాపింపజేయకూడదు. ఫలితముగా నాకు పాకిస్తాన్ నుండి ఉత్తరాలు రావడం మొదలయ్యాయి. వాటి వలన నా మనస్సు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ తెల్పుచున్నారు. పాకిస్తాన్ నుండి ఉత్తరాలు రావడం మొదలయ్యాయి. వాటి వలన నా మనస్సు దేవుని సన్నిధిలో మోకరిల్లసాగింది. పదే పదే మోకరిల్లడం జరిగింది. చెడు అలవాట్లకు గురైనవారు మేము తప్పుడు అలవాట్లకు గురైయ్యాము, అల్లాహ్ తాలా ఉపకారం వలన, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌తో అనుసంధానించబడడం వలన ప్రత్యక్షముగా మీ పిలుపు మాకు వినపడగానే ఆ అసత్య విగ్రహాలన్నింటిని పగలగొట్టి మా మనస్సులో నుండి తీసిపారవేశాము అని ఎంతో స్పష్టముగా వ్రాసారు. అలా జమాఅత్‌లో వారిట్లు తెల్పుచున్నారు. సత్కార్యమువైపు పిలుపు నిచ్చినచో స్వీకరించు లక్షణం జమాఅత్ సభ్యులకు గలదు. ఇదే నిజాయితికి అసలైన స్ఫూర్తి. ఈ నిజాయితితో కూడిన స్ఫూర్తిని ఎన్నడు కూడ ఒక అసత్యుడు ప్రపంచములో స్థిరపర్చలేదు.

(ఖుత్బాతే తాహిర్, సంపుటి 11, పుట 920)

ఇక నా కాలమునకు చెందిన విషయాలు. 2004లో నేను నైజీరియా పర్యటనకు వెళ్ళాను. రెండు రోజుల పర్యటన. ముందుగా ప్రోగ్రాము

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

**ఇమామ్ వాక్యములు**

మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 2016)

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

ఏర్పాటు చేయలేదు. దైవికముగా, తప్పని పరిస్థితుల వలన ఏర్పడింది. ఎందుకనగా విమానం అక్కడి నుండే ప్రారంభమవుతుంది. కావున అక్కడికి వెళ్ళిన తరువాత ఇక్కడి తప్పక రావలసి యుండెను, రాక పోయినచో తప్పిదము జరిగేది అనే భావన కల్గింది. కొన్ని రోజుల క్రితమే నైజీరియా జమాఅత్ జల్సా నిర్వహించుకున్నారు. అక్కడి జల్సాలో ప్రజలు అధిక సంఖ్యలోనే పాల్గొన్నారు. కావున నేను అక్కడికి వెళ్ళినచో సుదూర ప్రాంతాలలో ఉన్న ప్రజలు అక్కడికి వస్తారనే నమ్మకం నాకు లేకుండెను. కాని నన్ను కలవడం కోసం కేవలం రెండు గంటల వ్యవదిలో సుమారు 30వేల మంది జమాఅత్ సభ్యులు అక్కడికి చేరుకున్నారు. వారిలో మేము చూసినటు వంటి స్వచ్ఛత వర్ణణాతీతం.

ఖిలాఫత్ పట్ల వారికి ఉన్నటువంటి స్వచ్ఛత, స్వాభిమానంను వర్ణించలేము. వారు వాస్తవానికి వర్తమాన ఖలీఫాను ఎన్నడు ప్రత్యముగా చూడలేదు. కాని వారు నన్ను చూచుటకు వచ్చినప్పుడు వారి మనోభావాలను చూసినచో ఆశ్చర్యమేయ సాగింది. తిరుగు ప్రయాణానికి దుఆ చేస్తున్న సమయంలో కొంత మంది స్త్రీ, పురుషులు చాలా భావోద్వేగానికి గురైనారు. ఎక్కిఎక్కిపడుతూ ఏడ్వసాగారు. ఆ దృశ్యాన్ని చూసినచో ఆశ్చర్యమేసింది. ఈ అభిమానాన్ని కేవలం అల్లాహ్ తాలాయే పుట్టించగలడు. కేవలం దేవుని ప్రీతి కొరకే పుట్టుతుంది. ఆఫ్రికాలో ఫలాన ఫలాన నగరాలలో మేము జమాఅత్ మిషన్ హౌజ్‌లను మూసివేయించామని, మరికొన్ని ప్రాంతాలలో మూసివేయుటకు వాగ్దానాలు తీసుకున్నామని మౌల్వీలు ప్రచారం చేస్తుంటారు. ఇలా చేశాము, అలా చేశాము అని చాలా గొప్పలు చెప్పుకుంటారు. కాని వారిని అడిగి చూడండి. అక్కడి వారు చూపించే ఈ స్వచ్ఛత, స్వాభిమానాలు మరియు నేడు ఎం.టి.ఏ ద్వారా ప్రపంచానికి కనిపిస్తున్న ఈ ముఖాలు, పైగా మనం కూడ స్వయముగా అక్కడికి వెళ్ళి నప్పుడు ఆ దృశ్యాలను చూస్తున్నాము మరి ఇవ్వన్ని ఏంటివి?. మిషన్ హౌజ్‌లు మూసివేయించడం వలన వచ్చిన ఫలితాలా ఇవి?. మొత్తానికి వారు వారి గొప్ప తనాలను చెప్పుకుంటున్నారు. కాని ఈ విషయాలే మన విశ్వాసాన్ని పటిష్టం చేస్తున్నాయి. పైగా అందులో వృద్ధి చెందుటకు కారణమగుతాయి. (ఖుత్బాతే మస్రూర్, సంపుటి 2, పుట 253-254)

మరల 2008లో అల్లాహ్ తాలా అనుగ్రహము వలన ఘానాలో పర్యటించాను. అక్కడి జమాఅత్ కొంత భూమిని కొనుగోలు చేసింది. చాలా విశాలమైన భూమి అది. సుమారు 500ల ఎకరాలు ఉంటుంది. అక్కడే జల్సాలు నిర్వహిస్తున్నారు. నేను చేరుకోవడానికి ముందే అనేక మంది స్త్రీ, పురుషులు అక్కడికి చేరుకున్నారు. ఆ నూతన ప్రాంతములో ఒక కోళ్ళ ఫారం ఉండేది. ఆ షెడ్‌ను మార్చివేసి జమాఅత్ అక్కడ జల్సాలో పాల్గొను వారి కొరకు కిటికీలు, దర్వాజలు ఏర్పాటు చేసి నివాసానికి అనుగుణముగా బాకేర్స్‌గా మార్చింది. అయినా కూడ అక్కడ అతిథులకు చోటు సరిపోలేదు. అక్కడ చోటు సరిపోలేక పోయినను ఎవరు కూడ ఎలాంటి ఫిర్యాదు చేయలేదు. అక్కడికి వచ్చిన ప్రజలలో అనేక మంది మంచి మంచి భోజనాలు చేయువారు, పెద్ద పెద్ద వ్యాపారాలు, స్కూళ్లలో చదువులు నేర్పేవారు, ఇతర పనులు చేసుకునేవారు ఉన్నారు. అలాంటి వారు అనేకులు జల్సాలో పాల్గొన్నారు. వారికి సరైన ఏర్పాట్లు లభించ నందున వారు ఆరు బయట దుప్పట్లు వేసుకొని పడుకునే వారు. ఆ ఘానా జాతిలో ముందు నుండే సహనం ఉంటుంది. కాని ఆ రోజులలో వారు చాలా వరకు సహనంను చూపించారు. ఈ విషయమై ఇలా మీరు బయట పడుకున్నారు కదా, మీకు చాలా ఇబ్బంది కల్గి ఉండవచ్చును కదా? అని ఎవరో ఒకరు వారిలో ఒకరిద్దరిని ప్రశ్నించగా, అందుకు వారు మేము జల్సా వినడానికి వచ్చాము. ఖలీఫాగారి ఆధ్వర్యంలో జల్సా నిర్వహించ బడుతుంది. రెండు రోజుల తాత్కాలిక బాధ వలన ఇబ్బంది ఎందుకు అవుతుంది. ఈ జల్సాలో పాల్గొను భాగ్యమును అల్లాహ్ తాలా మాకు ప్రసాదించినందుకు మేము చాలా సంతోషముగా ఉన్నాము అని సమాధానమిచ్చారు.

బూకీనఫాస్ నుండి కూడ ప్రజలు జల్సాలో పాల్గొన్నారు. ఇతర చుట్టు ప్రక్కల దేశాల వారు కూడ ఆ జల్సాలో పాల్గొన్నారు. నాకు తెలిసినంత వరకు బూకీనఫాస్ నుండి చాలా పెద్ద సంఖ్యలో సభ్యులు జల్సాలో పాల్గొనుటకు వచ్చారు. సుమారు 3వేల మంది జల్సాలో పాల్గొనుటకు వచ్చారు. కాని వారిలో చాలా మందికి భోజనం దొరకలేదు. ఇతర దేశాల నుండి ఇంత పెద్ద సంఖ్యలో వచ్చిన వారు వీరే. 300 మంది యువకులు 1600ల కిలోమీటర్ల దూరంను సైకిళ్ళపై ప్రయాణం చేసి జల్సాలో పాల్గొనుటకు వచ్చారు. మొత్తానికి అక్కడి ఒక ముభల్లిఘ్‌తో వారికి అన్నం లభించినందున వారిని క్షమించమని చెప్పండి, ఇకపై వారి పట్ల మీరు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని చెప్పండి అని సూచించగా, వారికి ఆ ముభల్లిఘ్ గారు క్షమాపణలతో కూడిన సందేశాన్ని చేరవేసెను. అందుకు వారు మేము ఏ లక్ష్యముతో ఇక్కడి వచ్చామో అ లక్ష్యము నెరవేరింది. అన్నం ది ఏముంది? రోజు మేము తింటూనే ఉన్నాము కదా? అని సమాధానమిచ్చారు. ఈ పేద వారు రోజు ఏం తినేవారో?. మేము ప్రతి రోజు అన్నం తింటున్నాము అని సమాధానమిచ్చారు. కాని వారు ఆధ్యాత్మిక భోజనంనే చేస్తున్నారు. అంతేగాని వారికి రోజు తినడానికి అన్నం ఎక్కడ దొరుకుతుంది?. బూకీనఫాస్ జమాఅత్ పూరతనమైన జమాఅత్ కాదు. నేను పర్యటనకు వెళ్ళిన సమయానికి కేవలం 10 నుండి 15 సంవత్సరాల పూర్వపు జమాఅత్ . ఇప్పటి వరకు అది బహుశా 30 సంవత్సరాల జమాఅత్ అయి ఉండవచ్చును. కాని స్వచ్ఛతలో, విధేయతలో, అభిమానంలో వీరు ప్రతి రోజ అభివృద్ధి చెందుతూనే ఉన్నారు. వారి పేదరికం ఎంతటి దయనీయంగా ఉన్నదనగా వారిలో అనేకులు కేవలం ఒకే ఒక జత దుస్తువులతో జల్సాలో పాల్గొన్నారు. ఆ దుస్తువులతోనే మూడు నుండి వారం రోజుల వరకు గడిపారు. ఆ తరువాత వాటితోనే తిరుగు ప్రయాణం చేశారు. ఒక్కొక్క పైసాను దాచిపెట్టుకొని జల్సాలో పాల్గొనుటకు వచ్చారు. ఖిలాఫత్ జూబ్లీ జల్సా. వర్తమాన ఖలీఫా గారి ఆధ్యక్షతలో నిర్వహించబడుతుంది. అందుకే మేము తప్పకుండా ఆ జల్సాలో పాల్గొనాలని వచ్చారు. కావున ఇలాంటి అభిమానంను కేవలం అల్లాహ్ తాలా కాకుండా మరెవరు పుట్టించగలరు. సైకిళ్ళపై వచ్చినటు వంటి యువకుల స్వచ్ఛత కూడ వారి మాటల ద్వారానే తెలుస్తుంది. వారు అనేక చోట్ల బసచేస్తూ, 7 రోజులు ప్రయాణం చేసి అక్కడికి చేరుకున్నారు. ఆ సైకిళ్ళపై వచ్చిన వారిలో కొందరు 50 నుండి 60 సంవత్సరాల వయస్సు గలవారు కూడ ఉన్నారు. అలాగే 13, 14 సంవత్సరాల వయస్సు గల ఇద్దరు బాలలు కూడ ఉన్నారు. అక్కడి ఖుద్దాముల్ అహ్మదియ్య సదర్ గారిని ఈ విషయమై మీరు చాలా కష్టపడి వచ్చారు కదా? అని ఒకరు ప్రశ్నించగా, అందుకు వారు ప్రారంభ కాలంలో ముసల్మానులు ఇస్లాం కొరకు అనేక త్యాగాలను చేశారు. కావున మా యువకులు కూడ అన్ని రకాల త్యాగాలకు సిద్ధముగా ఉండాలని మేము కోరుకుంటున్నాము. పైగా ఖిలాఫత్ జూబ్లి వేడుకలలో ఖిలాఫత్ పట్ల మాకు స్వచ్ఛత, విధేయత ఉన్నవిషయాన్ని వెల్లడించుటకు ఏదేని ఒక కార్యక్రమము చేయాలని, మేము అన్ని రకాల త్యాగాలకు సిద్ధముగా ఉన్నామని, అన్ని రకాల చాలెంజ్‌లను ఎదుర్కొనుటకు సిద్ధముగా ఉన్నామని ఖలీఫాకు తెలియజేయాలని భావించాము. ఆ తరువాత టీ.వి పాత్రికేయులలో ఒకరు వారిని సైకిల్ ప్రయాణం ప్రారంభించుటకు ముందు మీ సైకిల్‌ల దుస్థితి చాలా దీనంగా ఉన్నాయి. ఇక్కడి యూరప్‌లో ఉ


**ఇమామ్ వాఖ్యములు**

**"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)**

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

**ఇమామ్ వాఖ్యములు**

**"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

న్నట్లుగా ఆ సైకిళ్ళు లేవు. పాత సైకిల్లు, సాధారణ సైకిళ్ళు అవి. అని అడుగగా, అక్కడి జమాఅత్ ప్రతినిధులు వారితో మా సైకిళ్ళ దుస్థితి దీనంగా ఉన్నప్పటికి మా విశ్వాసం, మా సంకల్పం చాలా బలంగా ఉన్నాయి. మేము ఖిలాఫత్ బహుమానపు కృతజ్ఞతను తెలియజేయుటకు ఈ సైకిళ్ళ ప్రయాణంను నిర్ణయించుకున్నాము అని సమాధానమిచ్చారు. ఆ తరువాత జాతీయ స్థాయి టీ.వి చానెల్స్ వారు ఈ వార్తను ప్రసారం చేయునప్పుడు వారు నామకరణం చేసిన అంశమే మనగా, అల్లాహ్ ప్రీతికై ఖిలాఫత్ జూబ్లీ కొరకు వాగా నుండి అక్రా వరకు ప్రయాణం. వాగా బూకీన ఫాస్ రాజధాని. మరియు అక్రా ఘానా యొక్క రాజధాని. మరల ఇలా వ్రాసారు. చూడడానికి వీరి సైకిళ్ళ దుస్థితి దయనీయముగా ఉన్నప్పటికి వారి విశ్వాసం చాలా బలంగా ఉన్నది. వార్త పత్రికలే స్వయముగా ఇలాంటి ఆంశాలతో వార్తలను ప్రచురించడం జరిగింది. ఈ అహ్మదీయులు జన్మ:త అహ్మదీయులు కారు. అనుచరుల సంతానం అంతకన్న కాదు. వీరు వేలాది మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి, సరిగా రహదారులు కూడ లేనట్టి చిన్న చిన్న గ్రామాలకు చెందిన ప్రజలు. వారు కొన్ని సంవత్సరాల క్రితమే అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. వారు ఉంటునటు వంటి ప్రాంతాలలో నీళ్ళు, కరెంట్ వంటి సౌకర్యాలు కూడ లేవు. కొన్ని సంవత్సరాల క్రితమే అహ్మదియ్యత్‌ను స్వీకరించి ఇంతగా స్వచ్ఛత, విధేయతతో కూడిన ఆదర్శాన్ని చూపించడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. కొన్ని ప్రాంతాలలో పేదరికం, నిస్సహాయత వారిని చాలా దారుణానికి గురి చేసింది. అయినా కూడ వారు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వచ్ఛమైన దాసుడి జమాఅత్‌లో చేరడం వలన వారిలో స్వచ్ఛత జన్మించినది. ధార్మిక విషయంలో ఎక్కడ ప్రశ్న తలెత్తినా కూడ, లేదా మరేదైన ప్రశ్న తలెత్తినా కూడ అక్కడ వారి సంకల్ప బలం పర్వతాల వలే బలంగా కనిపిస్తుంది. అన్ని రకాల త్యాగాల కోసం వారు సిద్ధముగా ఉన్నారు. అభిమానంతో నిండిపోయారు. కావున ఎల్లప్పుడు మనం దుఆలు చేసుకుంటూనే ఉండాలి. అల్లాహ్ తాలా వారి స్వచ్ఛత, విధేయతను పెంచు గాకా, ఆపై మన స్వచ్ఛతను విధేయతను కూడ పెంచును గాకా!.

బూకీనా ఫాస్‌కు చెందిన ఒక మిత్రులు ఈసా గారు 2005లో బైఅత్ చేశారు. అప్పటి వరకు వారు బైఅత్ చేసి మూడు సంవత్సరాలే అవుతుంది. వారిని ప్రశ్నించగా వారు ఇలా సమాధాన మిచ్చారు. నేను బైఅత్ చేసి నేటికి మూడు సంవత్సరాలు గడిచిన కూడ నేను ఏమిటి అనే విషయం నాకు ఈ రోజు తెలిసింది. నేను ఎంతో అదృష్టవంతుడను. నేను ఏమి పొందానో నాకు ఈ రోజే తెలిసింది. నా ఆనందాన్ని వర్ణించడానికి నా వద్ద పదాలే లేవు. ఎందుకనగా నేను ఈ రోజు ఖలీఫా గారిని చూశాను. పైగా వారిని కలుసుకున్నాను. కొందరికి ఖిలాఫత్ పట్ల ఉన్నటు వంటి అభిమానం వారి కన్నీళ్ళ ద్వారా బయట పడుచుండెను. నూతనంగా ఏర్పడుచున్న జమాఅత్ సభ్యుల విశ్వాసం, విధేయతలు ఈ విధముగా ఉన్నాయి.

(ఖుత్బాతే మస్రూర్ సంపుటి 6, పుట 181-186)

గత సంవత్సరం ఒక దుష్టుడు ఒక అపోహ ద్వారా జమాఅత్‌లో అలజడిని సృష్టించాలని ప్రయత్నించాడు. కొందరు వినమ్రతులైన జమాఅత్ సభ్యులు కూడ వారిలో అధికులు నవయువకులే. ఆ నవ యువకులు అధికముగా అతడి కుట్రలలో చేరిపోయారు. ఫలితముగా వారి నడవడికలో మార్పు వచ్చింది. తమను తాము అహ్మదీయులమని ప్రచారం చేసుకుంటూనే జమాఅత్ వ్యవస్థ నుండి దూరంగా ఉండడం ప్రారంభించారు. మొత్తానికి వారి ప్రాంతానికి చెందిన ఒక ముభల్లిఘ్‌ను ప్రస్తుతం వారు మాలిలో సేవలందిస్తున్నారు వారిని నేను వారి వద్దకు పంపగా, వారు అనగా నవాజ్ గారు అక్కడికి వెళ్ళి వారికి నచ్చజెప్పడం జరిగింది. వారు వారితో మీరు ఒకవైపు ఖిలాఫత్‌తో అనుబంధమును కల్గి ఉన్నామంటూ, మరోవైపు జమాఅత్ వ్యవస్థ నుండి దూరముగా ఉండడం ఇది సరైన పద్ధతి కాదని నచ్చజెప్పారు. ఫలితముగా అందరు క్షమాపణలతో కూడిన ఉత్తరాలు వ్రాయడం ప్రారంభించారు. అందులో వారు ఒక తప్పిదము వలన, క్రమశిక్షణ రహితము వలన మేము వారి కుట్రలలో చిక్కుకున్నాము. వాస్తవానికి ఖిలాఫత్ పట్ల మాకు పూర్తి స్థాయిలో అనుబంధము ఉన్నది. ఖిలాఫత్ నుండి దూరముగా ఉండాలనే ఆలోచనయే మాకు ఎన్నడు రాలేదు అని వ్రాసారు. అలా వారు మరల అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్ వ్యవస్థలో భాగస్వాములైనారు. శిక్షణ రహితము వలన వారు అలా వ్యవహరించారు. వారికి వారి తప్పిదమును గూర్చి తెలియజేయగా, వెంటనే తమ తప్పును తెలుసుకొని ఖిలాఫత్ పట్ల సంపూర్ణ విధేయతను ప్రదర్శించసాగారు. మరల వారు మేము వేరుగా ఉన్నప్పుడు కూడ ఖిలాఫత్‌తో దూరంగా లేము. మేము కేవలం కొందరు పదవి దారుల నుండి మాత్రమే దూరముగా ఉన్నాము అని వ్రాసారు. మొత్తానికి వారి విధేయత, వినమ్రతల ప్రామాణికము ఇది. అదే విధముగా గేంబియా నుండి వచ్చిన వారి పరిస్థితి కూడ ఈ విధముగానే ఉన్నది. అయివరి కోస్ట్ నుండి వచ్చిన వారి పరిస్థితి కూడ ఈ విధముగానే ఉన్నది. అదే విధముగా ఇతర దేశాల నుండి వచ్చిన వారి విశ్వాసం కూడ ఈ విధముగానే ఉన్నది. ప్రతి ఒక్కరు తమ తమ విధానంలో స్వచ్ఛత, వినమ్రత, అంకిత భావంలో ప్రగతిని సాధించారు.

గతంలో కూడ ప్రస్తావించిన విషయమిది. ఘానాలో జల్సా నిర్వహించిన ప్రాంతము నుండి, మా కోసం బస ఏర్పాటు చేసిన ప్రాంతానికి మధ్య చాలా దూరం గలదు. దారి మొత్తము గుంతలతో నిండి యున్నది. అందుకే మరికొన్ని కిలోమీటర్ల దూరం ఎక్కువగా ప్రయాణిస్తున్నట్లు అనిపిస్తుంది. దారి పొడుగున స్త్రీలు, పురుషులు నిలబడి ఉండేవారు, తల్లులు పిల్లలను ఎత్తుకొని నిలబడేవారు. సలాంలు చేయించేవారు. అభిమానంతో కూడిన దృశ్యం కనిపించేది. అభిమానం కారుచున్నట్లు అనిపించేది. ఆ జల్సాలో స్త్రీల సంఖ్య కూడ సుమారు 50వేల వరకు గలదు. ఖిలాఫత్ జూబ్లీ జల్సాలో అందరు ఖిలాఫత్ పట్ల ప్రేమాభిమానాలను, వినమ్రత విధేయతలను ప్రదర్శించసాగారు. వారి ప్రేమాభిమానాలు వారి కన్నుల నుండి, వారి నడవడిక నుండి, వారి రూపరేఖల నుండి, వారి ముఖాల నుండి వెలువడు చుండెను. వీరందరికి తమ నమాజ్‌లను కూడ కాపాడుకోవడం తెలుసు. నమాజ్‌లలో, తహజ్జుద్‌లలో క్రమం తప్పకుండా హాజరయ్యేవారు.

నేను నైజీరియాకు రెండో సారి పర్యటనకు వెళ్ళినప్పుడు, రెండవసారి బేనిన్ నుండి రహదారి గుండా వెళ్ళాను. బహుశా ఇది మొదటి సారి వెళ్ళినప్పటి సంఘటనయై యుండాలి. 2004 నాటిదై యుండాలి. దారిలో ఆగవలసి వచ్చింది. ముందుగా కార్యక్రమము లేకుండెను. కాని అక్కడ మస్జిద్ నిర్మించినందున దానిని తిలకించుటకు ఆగవలసి వచ్చింది. ఆ సమయంలో అక్కడ ప్రజలు ఏకమైయ్యారు. అక్కడ ఉన్న పురుషులు, పిల్లలు చేతులు కలపాలని ఆశించుచుండిరి. మహిళలు దగ్గరి నుండి చూడాలని కోరుచుండిరి. సమయం లేనందున చేతులు కలుపుటకు అనుమతించలేదు. కాని అవకాశం కల్పించుకొని చేతులు కలుపదలచిన వారు కల్పినారు. అందువలన ఏర్పడిన సమూహంను దూరం చేయుటకు మా బృందంలో ఉన్నటు వంటి ఒక వ్యక్తి ఒక మహిళను వెనుకకు జరుగమని చెప్పగా, ఒక సందర్భములో చాలా ఒత్తిడి కల్గింది. ఆ మహిళ చాలా కోపంతో ఆ వ్యక్తిని పైకి ఎత్తి బయటికి విసిరి వేయునట్లుగా కనిపించసాగింది. ఆపై ఆ మహిళ నా మధ్యలో మరియు ఖలీఫా మధ్యలో అడ్డు రావడానికి నీవు ఎవరు? అని అడిగింది. మొత్తానికి ఇవి వారి భావోద్వేగాలు. కొద్ది సమయం తరువాత నేను వారిని శాంతించమని, కూర్చొమ్మని చెప్పాను. అప్పుడు అక్కడ ఉన్నటు వంటి వందల మంది అహ్మదీయులు మౌనం వహిస్తూ అక్కడే కూర్చున్నారు. ఇది వారికి ఖిలాఫత్‌తో ఉన్నటు వంటి అనుబంధం.

(ఖుత్బాతే మస్రూర్ సంపుటి 6, పుట 191- 192)

అమెరికాలో కేవలం ప్రాపంచిక ఆలోచనలు కల్గిన వారే ఉన్నారని, వారికి ధార్మికతతో అనుబంధము చాలా తక్కువగా ఉంటుందని ప్రపంచీకులు భావిస్తుంటారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ గారు తమతో జరిగిన ఒక సంఘటనను గూర్చి ఈవిధముగా తెల్పినారు. ఏదో విధముగా వారికి ఏదో ఒక ఆపదను గూర్చిన సమాచారం అందినది. బహుశా అంచాన వేసి ఉండవచ్చును. ఆ విషయం బయటికి రాగానే అక్కడి సేక్యూరిటిలో అనుభవం గల ఇద్దరు అహ్మదీయులు స్వయముగా హుజూర్ వద్దకు చేరుకొని రాత్రియంతయు బయట కాపాల కాసారు. మొత్తానికి అమెరికా వారిలో కూడ విశ్వాసం గలదు. నా పర్యటనలో భాగంగా నేను

ఎప్పుడు అమెరికాకు వెళ్ళినను నా పర్యటనలో వారు స్వచ్ఛత, విధేయతలను ప్రదర్శించేవారు. ఇంగ్లాండ్ కూడ అమెరికా నుండి బృందాలు వస్తుంటాయి. వారు కూడ ఈ విషయాన్ని వెల్లడిస్తుంటారు. వారికి ఖిలాఫత్ పట్ల ఉన్నటు వంటి అభిమానం, వినయం, విధేయత వంటి వాటిని గూర్చి వ్యక్త పరుస్తుంటారు. వారు కేవలం ప్రపంచిక వ్యవహారంలోనే మునిగి పోయారనే విషయాన్ని వారి నడవడిక ఖండిస్తుంది. నవయువకులు డ్యూటీలు ఇచ్చేవారు. అధిక సమయం నాతోనే ఉంటూ తమ సమయాన్ని గడిపేవారు. తమ ఉద్యోగాలనే లెక్కచేయకుండా, వాటిని వదిలివేస్తూ, నాతో పాటు ప్రయాణాలు చేసేవారు. మరికొందరు మాత్రం మేము ఉద్యోగాలలో కొన్ని రోజుల క్రితమే చేరాము. కాని జల్సా సాలానలో మిమ్ములను కలుసుకోవడం కోసం అనుమతి లేనందున మేము ఆ ఉద్యోగాలను వదిలి వేశాము అని తెల్పినారు.

(ఖుత్బాతే మస్రూర్, సంపుటి 10, పుట 424)

కెనడాకు చెందిన యువకుల నడవడిక కూడ ఇలాగే ఉంది. యువకులు, పిల్లలు, మహిళలు. ప్రపంచంలోని అమెరికా లేదా కెనడా లేదా యూరప్‌కు చెందిన మరే దేశానికి చెందిన వారైనను అన్ని చోట్ల అందరిలో స్వచ్ఛత, స్వాభిమానాలతో కూడిన ఉదాహరణలనే ప్రదర్శించే వారు. ఈ స్వచ్ఛత, విధేయత మానవుని ప్రయత్నం వలన జనించదు. కొన్ని సంవత్సరాల క్రితం జర్మనీలో ఒక జుమా ప్రసంగాన్ని ఇచ్చాను. అందులో ఖిలాఫత్‌తో విధేయత, విశ్వసనీయతకు చెందిన అంశంను గూర్చి ప్రస్తావించడం జరిగింది. ఆ ప్రసంగం కేవలం జర్మనీ వారి కొరకు మాత్రమే కాదు. అది అందరి కొరకు. కాని అక్కడి పరిస్థితులను బట్టి ఆ దేశపు కొన్ని ఉదాహరణలను ఇవ్వడం జరిగింది. మొత్తానికి ఆ ప్రసంగంపై ప్రపంచములో ఉన్నటు వంటి అహ్మదీయులందరు ఆచరించి చూపారు. వెంటనే ఖిలాఫత్ పట్ల సంపూర్ణ విధేయతను, పరిపూర్ణ వినమ్రతను ప్రదర్శించడం జరిగింది. జర్మనీ వారు కూడ అదే విధముగా ప్రదర్శించారు. ప్రత్యేకించి వారు ఈ విషయాన్ని కూడ స్వీకరించారు. జర్మనీలో కొందరు పదవి దారులు మార్గదర్శకాలలో తమ తమ అభిప్రాయాలను జోడించేవారు. కాని ఇకపై ఇన్షా అల్లాహ్ అలా జరుగదు అని తెల్పినారు. అల్లాహ్ తాలా వారిని ఈ వాగ్దానంపై స్థిరముగా ఉంచుగాకా!, మరియు ప్రపంచంలో ఉన్న అన్ని దేశస్తుల వారు కూడ ఇలాగే స్థిరముగా ఉండును గాకా!.

(ఖుత్బాతే మస్రూర్ సంపుటి 12, పుట 369)

అర్డన్ నుండి ఖాసిం గారు ఈ విధముగా వ్రాస్తున్నారు. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యతకు అందమైన నిదర్శనము, గొప్ప ఆధారము ఏమిటనగా అల్లాహ్ తాలా స్వయముగా ఖిలాఫత్ పట్ల అభిమానమును, విధేయతను నా మనస్సులో కల్పించాడు. కొన్ని సంవత్సరాల క్రితం నేను బైఅత్ చేయాలని నిర్ణయించుకున్నప్పుడు నిజానికి నేటికి జమాఅత్ సత్యముపైనే ఉందా? హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లక్ష్యమును నెరవేర్చుటకు ప్రయత్నిస్తుందా? లేదా? అనే ఆలోచనలు నా మనస్సులో కలిగాయి. అప్పటి వరకు నాకు ఖిలాఫత్ వ్యవస్థ గూర్చి తెలియదు. అందుకు అల్లాహ్ తాలా స్వప్నంలో ఖలీఫతుల్ మసీహ్ శాంతి, సామరస్యతలను వ్యాపింప జేస్తున్నట్లుగా, తగాదలు, యుద్ధములు చేసుకొను వారి మధ్య తీర్మాణం చేస్తున్నట్లుగా అల్లాహ్ తాలా నాకు చూపించడం జరిగింది. వారు నాకు లేఖ వ్రాస్తు ఇలా తెల్పినారు. నేను నా చేతిని మీ చేతిపై ఉంచాను. మీ చేతిపై పెట్టి మీ ఉంగరాన్ని ముద్దాడాను. ఆ సమయంలో నేను మీ కరుణతో కూడిన దయానుభూతిని పొందాను. నా హృదయంలో మీ పట్ల అసాధారణమైన అభిమానం ఏర్పడింది. అలా రోజు రోజుకు అది పెరుగుతూనే ఉంది. నేను పున: బైఅత్ చేయాలను కుంటున్నాను. మీ విధేయత నుండి దూరంగా వెళ్ళు ప్రతి ఒక్కరి పట్ల నేను అయిష్టతను వ్యక్తపర్చు చున్నాను.

(జల్సా సాలానా ఇంగ్లాండ్, 2017. రెండవ రోజు మధ్యాహ్న ప్రసంగం. అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ ఎప్రిల్ 6, 2018 పుట 15)

మరల బల్గారియా దేశం. అక్కడ మన వ్యతిరేకులు మనకు వ్యతిరేకముగా చేయని పోరాటం లేదు. చాలా సంవత్సరాల తరువాత కొన్ని రోజుల క్రితమే జమాఅత్ రిజిష్టర్ చేయబడింది. అనేక సార్లు రిజిస్ట్రేషన్ తిరస్కరించబడింది. బల్గారీయాకు చెందిన ముఫ్తిలు కొందరు అహ్మదీయులకు ఆశలు చూపించి జమాఅత్‌ను వ్యతిరేకించమని ప్రోత్సహించడం జరిగింది. కాని అల్లాహ్ తాలా దయానుగ్రహం వలన అహ్మదీయులు కేవలం తమ విశ్వాసంపైనే నిలబడడం కాకుండా గతంలో కన్న ఎక్కువ విధేయతను, స్వచ్ఛతను ప్రదర్శించారు. ఖిలాఫత్ అహ్మదియ్య పట్ల వారు పూర్తి విశ్వసనీయతను ప్రదర్శించారు. ఒక మహిళ వద్దకు ముగ్గురు వ్యక్తులు వెళ్ళి, జమాఅత్‌ను వ్యతిరేకించమని, వారిలో చేరిపొమ్మని, ఫలితముగా ఆ మహిళకు సహాయం అందిస్తామని ఆశ చూపించారు. కాని ఆ మహిళ ఎంతో నమ్మకముతో జమాఅత్ స్వచ్ఛమైనది. నేను మా ఖలీఫాను కలిసి వచ్చాను. అన్నింటిని మించి అల్లాహ్ తాలా నాకు మూడు నాలుగు స్వచ్ఛమైన స్వప్నాలను చూపించాడు. అందులో జమాఅత్ సత్యమైనదని తెల్పినాడు. కావున దానిని వదిలి పెట్టే ప్రసక్తే లేదని తెల్పి చెప్పారు.

(ముగింపు ప్రసంగం జల్సా సాలాన జర్మనీ జూన్ 30, 2013. అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ సంపుటి 20, సంచిక 44, తేది నవంబర్ 1, 2013, పుట 14)

మరల బెనీన్‌కు చెందిన ప్రస్తుత ముభల్లిఘ్ ఇంచార్జ్ ఇలా వ్రాసారు: నూతన అహ్మదీయుల సమావేశంలో ఒక నూతన అహ్మదియ్య మిత్రుడు రజ్జాఖ్ గారు ప్రాతినిధ్యం వహిస్తూ ఇలా అన్నారు: ప్రాపంచిక వ్యవస్థలో ఎవరికైన ఏదైన సమస్య వచ్చినచో ముందుగా గ్రామ సర్పంచి వద్దకు వెళ్ళుతాడు, సమస్య తీరనిచో తహసీల్దార్ వద్దకు వెళ్ళుతాడు. ఆ తరువాత మేయర్ వద్దకు వెళ్ళుతాడు. ఆ తరువాత మంత్రి వద్దకు వెళ్ళుతాడు. ఆ తరువాత దేశ అధ్యక్షుని వద్దకు వెళ్ళుతాడు. అయినా కూడ అతడు తమ అభ్యర్థనను స్వీకరిస్తాడా? లేదా? తనకు సహకరిస్తాడా? లేదా? అనే విషయాన్ని ఖచ్చితముగా చెప్పలేము. కాని జమాఅత్ అహ్మదియ్య వ్యవస్థ చాలా విచిత్రమైనది, పరిపూర్ణమైనది. జమాఅత్ అహ్మదియ్య వద్ద ఖలీఫా ఉన్నాడు. అందరి అభ్యర్థనను ఆలకిస్తాడు. అన్ని రంగుల వారికి అనుగ్రహిస్తాడు. ఇవే అహ్మదియ్య ఖిలాఫత్ యొక్క శుభములు. మరల ఇలా తెల్పినారు. అహ్మదియ్య ఖిలాపత్ శుభముల వలనే మేము పవిత్ర ఖుర్‌ఆన్‌ను చదువుచున్నాము. హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుక వచ్చిన ఇస్లాం నేడు మా వరకు చేరుకుంది.

ఫ్రాన్స్‌కు చెందిన లైలా గారు ఈ విధముగా తెల్పినారు: 2017లో నేను బైఅత్ చేశాను. ప్రతి రోజు నేను మీ ఉత్తరాన్ని చదువుకునే దానిని. ఫలితముగా అది నా జీవితాన్నే మార్చివేసింది. మీ రక్షణ కొరకు, మీకు సహాయ సహకారములు చేకూర్చడం కొరకు అన్ని నమాజ్‌లలో దుఆలు చేస్తున్నాను. ఇలా దుఆలు చేయాలనే ఆలోచనలను కూడ అల్లాహ్ తాలాయే నా మదిలో పుట్టించాడు. బైఅత్ తరువాత నేనొక క్రొత్త వ్యక్తిగా మారిపోయాను.

మాలి రిజన్‌కు చెందిన ముభల్లిఘ్ గారు ఈ విధముగా వ్రాస్తున్నారు. వలూన్ జమాఅత్‌కు చెందిన ఒక సభ్యుడు అబ్దుర్రహ్మాన్ కోలిబాలి గారు మృతి చెందారు. కొంత కాలం క్రితం వారు తమ పిల్లలను జమా చేసి ఈ విధముగా వసియ్యత్ చేశారు. ఒకవేళ నేను యువకుడిగా ఉన్నచో జమాఅత్ మిషన్ హౌజ్‌కు వెళ్ళి కూర్చునేవాడిని. జమాఅత్ నాకు ఏ పని అప్పగించిన చేసేవాడిని. ఆపై వారు తమ పిల్లలకు ఇలా తెలియ జేశారు. వారి రెండు నెలల చందా బాకి ఉన్నది. వారికి వారి జీవితంను గూర్చి నమ్మకం లేకుండెను. కావున దానిని తప్పకుండా చెల్లించాలని తద్వారా ఋణ గ్రస్తుడిగా ఈ ప్రపంచము నుండి వెళ్ళకూడదని కోరుకుంటున్నట్లుగా తెల్పినాడు. మూడవ వసియ్యత్‌గా వారు తమ పిల్లలకు ఈ విషయాన్ని చెప్పారు. ఖిలాఫత్ పట్ల ఎల్లప్పుడు విధేయతను ప్రదర్శించాలి. ఖిలాపత్ పట్ల ఎన్నడు అవిధేయతను ప్రదర్శించకూడదు. ఎల్లప్పుడు చందాలు చెల్లించాలి.

గేంబియా అమీర్ గారు ఈవిధముగా వ్రాసారు: రహ్మత్ జాలూ గారు అను మహిళ బైఅత్ చేసారు. వారికి దైవ మార్గములో చేయు ఖర్చును గూర్చి తెలియజేయగా వారు వెంటనే 100 డిలాసిలను చెల్లించారు. చిన్న పాటి దుకాణం వారిది. వారు తమ సామర్థ్యంను మించి చందా చెల్లించారు. ఆపై ఇలా అన్నారు. నేను కేవలం అల్లాహ్ మరియు అతని ఖలీఫా ప్రేమాభిమానాలను ఆశిస్తున్నాను. ఈ అనుబంధము, అభిమానం వలనే

నేను ఈ చందాను ఇస్తున్నాను. దేవుని ప్రీతి కొరకు త్యాగాలు చేస్తున్నాను.

తజకిస్తాన్‌కు చెందిన మరొక మిత్రులు ఇజ్జత్అమాన్ గారు ఇలా తెల్పినారు: మా తల్లి గారికి 72 సంవత్సరాలు. తీవ్ర అనారోగ్యానికి గురైనది. చాలా సంవత్సరాల నుండే హృద్రోగ వ్యాధితో పాటు మనో వేధన వలన అనారోగ్యమునకు గురైనది. కాని ఆ అనారోగ్యం వలన వారి ఆరోగ్యం చాలా క్షీణించినది. డాక్టర్ల సమాధానాలు విని మా బంధువులను నిరాశ కల్గింది. ఆ సమయంలో ఖలీఫతుల్ మసీహ్‌తో నా భేటి కార్యక్రమము ఉండెను. ఆ సమయంలో భేటి కాదు. అంతకు ముందే భేటి అయినది. ఆ అనుబంధముతో నేను దుఆల కొరకు అభ్యర్థించెదను, ఫలితముగా అల్లాహ్ తాలా తప్పకుండా దుఆలు ఆమోదించును అనే నమ్మకం ఉండెను. మొత్తానికి మరల వారిట్లు వ్రాసారు. నేను దుఆ కొరకు లేఖ వ్రాయగా, దుఆలతో పాటు హోమియోపతి మందులు కూడ నాకు అందినాయి. మా తల్లి గారు స్వస్థత పొందారు. ఆ సమయంలో మాతల్లి గారి వయస్సు అనగా వారు లేఖ వ్రాసిన సమయంలో వారి వయస్సు 79 సంవత్సరాలు. పైగా వారు హజ్ చేయాలనే కోరికను కూడ కల్గి ఉన్నారు. ఇది కేవలం ఖిలాఫత్ తో ఉన్నటు వంటి అనుబంధము మరియు ఖలీఫా గారి దుఆల ప్రతిఫలమే. అల్లాహ్ తాలా వారికి జీవితాన్ని ప్రసాదించాడు.

అల్లాహ్ తాలా విశ్వాసాన్ని, నమ్మకాన్ని పెంచడానికి ఇలాంటి దృశ్యాలను కూడ చూపుతాడు. తద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖచ్చితముగా అల్లాహ్ తాలా వైపు నుండే వచ్చారని. పైగా సత్యాన్నే బోధించారని నిరూపితమవుతుంది.

ఒక అహ్మదీ బాలుడికి ఖిలాఫత్ పట్ల ఉన్నటు వంటి అనుబంధాన్ని గుర్చి తాహిర్ నదీమ్ గారు ఈ విధముగా వ్రాసారు. టర్కి పర్యటనలో భాగంగా ఒక అహ్మదీ మిత్రుని ఇంటికి వెళ్ళే అవకాశం లభించినది. అక్కడ కూర్చొని ఉండానే వారి మూడు, నాలుగు సంవత్సరాల కొడుకు వచ్చి, నాకు సలాంలు తెల్పి నా చెవిలో నేను హుజూర్ కు లేఖ పంపాలను కుంటున్నాను మీరు తీసుకొని వెళ్ళగలరా? అని అడిగినాడు. అందుకు నేను ఎందుకు తీసుకవెళ్ళను. తప్పకుండా తీసుక వెళ్ళుతాను అని సమాధానమిచ్చాను. అందుకు ఆ బాలుడు ఒక కాగితంపై రెండు వరసలు క్రిందికి మీదికి వ్రాసుకొని తీసుకవచ్చాడు. అప్పుడు నేను ఆ లేఖలో ఏమి వ్రాసావు అని నేను ఆ బాలుడిని ప్రశ్నించగా హుజూర్ నాకు మీపై ప్రేమ ఉన్నది అని వ్రాసినట్లుగా తెల్పినాడు. మరల ఇట్లనెను. నేను ఆ లేఖను ఇక్కడికి తీసుకవచ్చి ఇచ్చాను. అందుకు నా నుండి సమాధానము కూడ పంపించడం జరిగింది. ఆ బాలుడికి సమాధానము చేరుకున్నప్పుడు ఆ బాలుడి తండ్రి తెల్పినట్లుగా ఆ బాలుడికి, వారి కుటుంబ సభ్యులందరికి సంతోషం కల్గింది.

అదే విధముగా మెసిడోనియాకు చెందిన ముభల్లిఘ్ గారు ఈ విధముగా వ్రాసారు. మరొక బాలుడి ఉదాహరణ. కొన్ని రోజుల క్రితం బూసేనియా పర్యటణలో భాగంగా ఒక మిత్రునితో నాకు పరిచయం ఏర్పడింది. పాకిస్తాన్‌కు చెందిన వ్యక్తి కావున ప్రచార సంభాషణలు జరిగాయి. సంప్రదింపుల పరంపర కూడ కొనసాగుతుంది. వారు ఇలా తెల్పినారు. కొన్ని రోజులు క్రితం దుబాయి విమానాశ్రయంలో వేరొక కుటుంబ సభ్యులతో వారికి పరిచయం ఏర్పడింది. వారికి మూడు నుండి నాలుగు సంవత్సరాల ఒక కూతురు గలదు. ఆ కూతురు ఇలా మాట్లాడినది. మన మందరం నమాజ్‌లు చదవాలి, సత్యమును మాట్లాడాలి. ఆ కుటుంబీకులు అహ్మదియ్య జమాఅత్‌కు చెందిన వారని నాకు తెలియగా, నేను ఆ బాలికను నీ జీవిత ఆశయం ఏమిటి? అని అడుగగా, లండన్‌లో ప్రియమైన హుజూర్ గారిని కలవాలి అని సమాధానం ఇచ్చినది. మరల వారిట్లనిరి. ఆ విషయంల నన్ను చాలా ప్రభావితుడిని చేసింది. ఇంత చిన్న వయస్సులోనే ఖలీఫాతో కలవాలనే పెద్ద కోరిక గలదు.

అదే విధముగా నేటి రోజులలో పిల్లలు ఒక ఆట ఆడుచున్నారు. ఆ ఆటను ఆడకూడదని, ఆ ఆట వలన చెడు అలవాట్లు అలవర్చుకుంటాయని నేను వారిని వారించినప్పుడు తమ పిల్లలను ఏ విధముగా నివారించాలని చాలా ఆవేదనకు గురైనారు. కాని అనేక మంది తల్లి దండ్రులు తరువాత నాకు ఈ విధముగా వ్రాసారు: మీ జుమా ప్రసంగం విన్న తరువాత పిల్లలు స్వయముగా మా వద్దకు వచ్చి ఇకపై ఈ ఆటను ఆటకూడదని ఖలీఫా గారు వారించినందున ఇకపై మేము ఆడము అని తెల్పినారు. నేటి కూడ నాకు ఇలాంటి లేఖలు వస్తూనే ఉంటాయి. మేము ఈ సమయం వరకు ఆడుకోవచ్చునా? లేదా? అని వ్రాస్తుంటారు. అనగా వారిలో ఒక భావన గలదు. ఖలీఫా పట్ల వారికి ఉన్నటు వంటి అభిమానం వలన మనం మోసం చూయకూడదని, ఆ పని చేయకూడదని, ఖలీఫా గారు మన మంచినే ఆశిస్తున్నారని భావించసాగారు.

హొండురూస్‌కు చెందిన ముభల్లిఘ్ గారు ఈ విధముగా వ్రాసారు. పుర్సి మోర్‌యూ అనే ఒక అహ్మదీయ మిత్రుడు అనేక సమస్యలలో చిక్కుకున్నాడు. వారి స్థితిని చూసి మీ ఇబ్బందులను గుర్చి తెలియజేస్తూ ఖలీఫా గారికి దుఆ కొరకు ఒక లేఖ వ్రాయమని తెలిపాను. వారు లేఖ వ్రాయడం ప్రారంభించగానే వారి అనేక సమస్యలు స్వయముగా వాటికి అవే దూరమైపోయాయి. మరల వారిట్లనిరి. ఫలితముగానకు నాకు ఒక అదృష్ట శక్తి లభించినది. తద్వారా నాకు ఖిలాఫత్ పట్ల నమ్మకం, విశ్వాసం పెరిగిపోయాయి.

మరాకిష్ నుండి అఫ్పారి గారు ఈ విధముగా వ్రాసారు: నా మనస్సును, జీవితాన్ని దయా అనుగ్రహాలతో కాంతింప జేయడం జరిగింది. నాకు మార్గదర్శకం చూపినందుకు దేవునికి కృతజ్ఞతలు. మిమ్ములను చూసిననప్పుడు ఏదో తెలియని అనుభూతి కల్గుతుంది. చిత్ర విచిత్రమైన అనుభూతి ఎదురవుతుంది. నేను ఏ రోజు కూడ మీతో పాటు కలసి కూర్చొలేదు. మీతో కలసి మాట్లాడలేదు. నిశ్చయముగా ఇది దేవుని శక్తియే. మరియు నిజమైన అభిమానమే. అల్లాహ్ తాలా మీకు సహాయ సహకారములు అందించు గాకా!.

మరల యమన్‌కు చెందిన ఈమాన్ సాహెబా గారు ఈ విధముగా తెల్పినారు: నాకు నాకంటే, నా పిల్లల కంటే, నా కుటుంబ సభ్యుల కంటే హుజూర్ ఎక్కువ ఇష్టం. వారి ద్వారా నా మనస్సుకు సంతృప్తి, ఆనందం లభిస్తాయి. ఇన్షా అల్లాహ్ పరిస్థితులు చక్కబడుతాయనే నమ్మకం కూడ నాకు కల్గుతుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ, వారి తరువాత ఖిలాఫత్ వ్యవస్థ చెడిపోయిన వారిని చక్కదిద్దడం కోసమే ఏర్పాటు చేయబడ్డాయి. ప్రాపంచికతో బరువు ఎక్కిన మా హృదయాలలో నమ్మకం కల్గును గాకా!. నా పరిస్థితి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా "ఓ అల్లాహ్ ! ఒకవేళ నీవు మా పట్ల ఏ విషయంలో కూడ అసంతృప్తిగా లేకున్నచో మాకు కూడ ఏ విషయంలో కూడ అసంతృప్తి లేదు'' గలదు. దేవునితో నా దుఆ ఏమనగా, నీవు ప్రేమించనట్టి అదృష్టవంతులలో నన్ను చేర్చుము. ఎవరిని, ఏ భార్యభర్తలను, ఎవరి పిల్లలను నీవు ఇష్టపడుతావో వారిలో మమ్ము చేర్చుము.

ట్యూనూస్ నుండి తౌఫీఖ్ గారు ఇలా వ్రాసారు. మీ పట్ల మాకు అభిమానం గలదు. మేము మీ పడవలో ప్రయాణం చేస్తున్నాము. అందులోనే శిక్షణ పొందాము. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి చెలిమ నుండి మేము భుజించాము, త్రాగాము. మేము మా వాగ్దానాలపై స్థిరముగా ఉన్నాము. మీతో అనుబంధము ఏర్పడనిచో మా సంస్కరణ సాధ్యం కాదు. మేము ప్రపంచాన్ని కోరుకోవడం లేదు. ఫలాన వ్యక్తి ఫలాన శుభప్రదమైన జమాఅత్‌ను అనుసరించడం వలన శుభములను, విజయాలను సాధించాడు అని చెప్పుకోవడం మాకు కావాల్సింది. వాగ్దానాలపై స్థిరముగా ఉండడం, అందుకు అనుగుణముగా ఆచరించు భాగ్యము కలగాలి. ముసల్మానుల ఐక్యత కొరకు దుఆల అభ్యర్థన.

మొత్తానికి నేను కొన్ని ఉదాహరణలను ప్రస్తావించాను. అవి ప్రజల హృదయాలలో స్వచ్ఛతను, విధేయతను అనుబంధమును అల్లాహ్‌తాలాయే పుట్టించును అని స్పష్టముగా తెలియజేస్తున్నాయి. ప్రపంచము ఏ శక్తి

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గుర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

కూడ వాటిని లాగుకొన్లేదు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు: అల్లాహ్ తాలా వాగ్దానాలు పూర్తి కావడంను మీరు చూస్తారు. మనలో అనేకులకు అల్లాహ్ తాలా వాగ్దానాలు నెరవేరుచుండగా చూచు భాగ్యాన్ని కల్పించుగాకా!.

ఎం.టి.ఏను గూర్చి కూడ నేను ఒక ప్రకటన చేయదలిచాను. ఇది కూడ ఒక వాగ్దానమే. అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం సందేశమును ప్రపంచములో వ్యాపింప జేయుదునని వాగ్దానము చేసెను. మొత్తానికి మే 27అనగా ఖిలాఫత్ దినోత్సవం నుండి ఒక నూతన ఒరవడిలో ఈ చానల్స్ ప్రసారాలను ప్రారంభించడం జరిగింది. వాటి వివరాలు మీకు తెలియజేయుదును. ప్రారంభములో అమెరికా విషయంలో కొన్ని సమస్యలు తలెత్తాయి. కాని చివరికి ఆ సమస్యలు తీరిపోయాయి. మొత్తానికి ఈ వ్యవస్థ ద్వారా ప్రారంభించబడినవి. వాటిని గూర్చి నేను తెల్పుతాను. వివిధ ప్రాంతాల దృష్ట్యా 8 చానల్స్‌గా ఎం.టి.ఏను విభజించడం జరిగింది.

ఎం.టి.ఏ 1, ఈ చానల్ సాధారణముగా యు.కే మరియు యూరప్‌లోని కొన్ని దేశాల ప్రజలకు కేటాయించడం జరిగింది. ఈ చానల్ యొక్క ముఖ్య భాషలు ఆంగ్లము మరియు ఉర్దూ. ఈ చానల్‌లో ఆంగ్లము మరియు ఉర్దుకు చెందిన కార్యక్రమాలనే ప్రసారం చేయడం జరుగుతుంది. ఇతర భాషలకు చెందిన కొన్ని కార్యక్రమాలను కూడ ఉర్దు మరియు ఆంగ్ల అనువాదంతో ప్రసారం చేయడం జరుగుతుంది. నా ప్రత్యక్ష మరియు రికార్డు కార్యక్రమాలు కూడ ఈ చానల్‌లో అనగా ఎం.టి.ఏ వన్ వరల్డ్‌తో పాటు ఇతర చానల్స్‌లో కూడ ప్రసారం చేయడం జరుగుతుంది.

ఎం.టి.ఏ యూరప్. ఈ చానల్‌ను యూరప్ మరియు మిడిలీస్ట్‌కు చెందిన దేశ ప్రజల కొరకు కేటాయించడం జరిగింది. ఈ చానల్‌లో ఉర్దు మరియు ఆంగ్లము, తర్కీస్, ఫ్రెంచ్, స్పేయినీస్, జర్మనీ, డచ్, రష్యన్ మరియు పార్షియన్, ఫార్సి భాషలలో కార్యక్రమాలు ప్రసారం చేయబడును. ఈ చానల్‌లో ప్రస్తుతం వివిధ భాషలలో రెండు గంటల చొప్పున కార్యక్రమాలు ప్రసారం చేయడం జరుగుతుంది. పైన పేర్కొన్న భాషల కార్యక్రమాలను తరువాత కూడ అదే క్రమంలో పెంచడం జరుగుతుంది.

ఎం.టి.ఏ 3, అల్ అరబీయా. ఈ చానల్ ఇప్పుడు కొనసాగుచున్నట్లుగానే అదే విధముగా కొనసాగుతుంది. ఈ చానల్ ముఖ్య భాష అరబి.

ఎం.టి.ఏ 4, ఆఫ్రికా. ఈ చానల్ తూర్పు ఆఫ్రికా మరియు పశ్చిమ ఆఫ్రికాకు చెందిన దేశ ప్రజల కోసం. ఈ చానల్‌లో ముఖ్య భాషలు ఆంగ్లము, ఫ్రెంచ్, సవాహేలిలు. ఈ భాషలకు చెందిన కార్యక్రమాలను ఈ భాషలలోనే ప్రసారం చేయడం జరుగుతుంది.

ఎం.టి.ఏ 5, ఆఫ్రికా. ఈ చానల్ పూర్తిగా పశ్చిమా ఆఫ్రికాకు చెందిన దేశ ప్రజల కొరకు కేటాయించడం జరిగింది. ఈ చానల్ యొక్క ముఖ్య భాష ఆంగ్లము. దీనితో పాటు క్రేవల్, హౌవూసా, చూహీ మరియు యూరో భాషలకు చెందిన కార్యక్రమాలను కూడ ప్రసారం చేయడం జరుగుతుంది.

ఎంటి.ఏ 6 ఆసియా. ఈ చానల్ ఆసియా సెట్‌పై ప్రసారం చేయబడును. ఈ చానల్ తూర్పు ఆసియా, ఇండోనేషియా, జాపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మరియు రష్యా మొ॥లగు దేశ ప్రజల కొరకు కేటాయించడం జరిగింది. ఈ చానల్ యొక్క ముఖ్య భాషలు ఉర్దు, ఆంగ్లము, ఇండోనేషియాలు. ఇందులో ఉర్దు మరియు ఆంగ్లము, బెంగాలీ, పోస్తూ, సింది, సరాయికి, ఫార్సి, ఇండోనేషియా మరియు రష్యన్ భాషలకు చెందిన కార్యక్రమాలను కూడ ప్రసారం చేయడం జరుగుతుంది. గతంలో కూడ ఈ విధముగానే ప్రసారాలు చేస్తుండేవారు. కాని సమయం దృష్ట్యా కొన్ని కార్యక్రమాలు ఒకేసారి ఆయా దేశాలలో ప్రసారం చేసేవారు, ఇప్పుడు వాటిని కొద్దిగా పంపకాలు చేయడం జరిగింది.

ఎం.టి.ఏ 7, ఆసియా. ఇది హెచ్.డి చానల్. ఇది చిన్న డిష్‌ల ద్వారా ప్రసారం చేయడం జరుగుతుంది. ఈ చానల్ ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంకా, నేపాల్ వంటి దేశ ప్రజల కోసం. ఈ చానల్ ముఖ్య భాషలు ఉర్దు, బెంగాలీ, హిందీలు. వీటితో పాటు తమిళం, మలయాళం భాషలలో కూడ కార్యక్రమాలు ప్రసారం చేయడం జరుగుతుంది.

ఎం.టి.ఏ 8, అమెరికా. ఈ చానల్ అమెరికా, ఉత్తర అమెరికా, కెనడా వంటి దేశ ప్రజల కోసం. ఇంతకు ముందుకూడ ఈ చానల్ ప్రసారాలు కొనసాగుచున్నాయి. ఇందులో కొన్ని మార్పులు చేయడం జరిగింది. క్రమ విధానంలో మార్పులు తీసుకరావడం జరిగింది. మొత్తానికి చూసినచో కార్యక్రమాలన్ని గతంలో ప్రసారం చేసినట్లే ప్రసారం చేయబడుతున్నాయి. మొత్తానికి ఎం.టి.ఏ 8కి అమెరికా పేరు పెట్టడం జరిగింది. ఈ చానల్ అమెరికా, ఉత్తర అమెరికా, కెనడా దేశ ప్రజల కొరకు కేటాయించడం జరిగింది. ఈ చానల్ యొక్క ముఖ్య భాషలు ఆంగ్లము మరియు ఉర్దులు. వీటితో పాటు ఫ్రెంచ్ స్పేయినీస్ భాషల కార్యక్రమాలు కూడ ప్రసారం చేయబడును.

ఎం.టి.ఏ లో ప్రసారమయ్యే ఈ క్రింది వివిధ ప్రత్యక్ష కార్యక్రమాలు వివిధ చానల్‌లో ప్రసారం చేయబడును.

రాహే హుదా, అల్ అహవారుల్ ముభాషిర్ మరియు బంగ్లా కార్యక్రమాలు ఎం.టి.ఏ యొక్క అన్ని చానల్స్‌లో ఆయా చానల్‌యొక్క ముఖ్య భాషల అనువాదంతో ఆయా చానల్స్‌లో ప్రసారం చేయబడం జరుగును. మరల ఎం.టి.ఏ జనరల్ ఇస్లాం కార్యక్రమం. ఇవి సోఅస్టైన్ అనగా జర్మని భాష పదాలు. ఈ కార్యక్రమాలు ఎం.టి.ఏ 2 యూరప్‌లో ప్రసారం చేయబడును. హొరిజన్ దే ఇస్లాం ఈ కార్యక్రమమును ఎం.టి.ఏ 1, ఎం.టి.ఏ 2 యూరప్, ఎం.టి.ఏ 4 ఆఫ్రికా, ఎం.టి.ఏ 5 ఆఫ్రికా చానల్స్‌లో ఫ్రెంచ్ భాషలో అనువదిస్తూ ప్రసారం చేయబడును. అనువాదం కూడ వెను వెంటనే ప్రసారం చేయబడును. అదే విధముగా ఇంతిఖాబే సుఖన్ వంటి కార్యక్రమాలు ఎం.టి.ఏ 1, ఎం.టి. ఏ 2 యూరప్, ఎం.టి.ఏ 6 ఆసియా, ఎం.టి.ఏ 7 ఆసియా చానల్స్‌లో ప్రసారం చేయబడును. మొత్తానికి కొన్ని మార్పులతో ఈ కార్యక్రమాలను వివిధ చానల్స్‌లో ప్రసారం చేయబడును. బహుశా సెటింగ్‌లో కూడ ఎలాంటి మార్పులు ఉండవని భావిస్తున్నాను. గతంలో ప్రసారం చేయబడినట్లే ఇప్పుడు కూడ వివిధ చానల్స్‌లో సమయానుకూలతతో ప్రసారం చేయబడును.

మొత్తానికి అల్లాహ్ తాలా ఈ వ్యవస్థను స్థాపించెను. కావున అల్లాహ్ తాలా ఇందులో శుభములు కల్గించును గాకా! ఈ ఎం.టి.ఏకు గతంలో కంటే ఎక్కువగా ఇస్లాం యొక్క స్వచ్ఛమైన సందేశాన్ని వ్యాపింపజేయు అవకాశంను కల్పించుగాకా!.


**హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము**

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేము అతనిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్యా జమాఅత్ స్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌఊద్ మహ్ది మహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు "నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించినాను" అని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఆసక్తి గలవారు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారాసంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad, H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital, BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609, email: javidashu123@gmail.com

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనా నంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి:

గత ఖుత్బాలో నేను హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ప్రస్తావన చేస్తుంటిని. అందులోని మిగిలిన కొంత బాగమును నేడు నేను ప్రస్తావింతును.

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ఉహద్ యుద్ధములో పాల్గొన్నారు. ఉహద్ యుద్ధము రోజున ప్రజలు వెనుకకు జరిగినప్పుడు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి నిలకడగా వున్నారు. ఉహద్ యుద్ధము రోజున హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్‌నకు 21 గాయాలు తగిలినవి. కాలిలో వచ్చిన గాయము వలన వీరికి కుంటితనము ఏర్పడినది. ముందటి రెండు దంతాలు కూడ పడిపోయినవి.

హజ్రత్ అబ్నె ఉమర్ ఇట్లు తెలిపిరి. షాబాన్ ఆరు హిజ్రిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ నాయకత్వములో ఏడు వందల మంది సైనికులతో కలిపి దోమతుల్ జందల్ వైపునకు పంపిరి. తమ పవిత్ర హస్తముతో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక నల్లటి రంగు తలపాగ వారి తలకు కట్టిరి. దాని రుమాలు వారి భుజాల మధ్య వేసిరి.

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ దోమతుల్ జందల్ చేరుకొని మూడు రోజుల వరకు వారికి ఇస్లాం ఆహ్వానము అందించిరి. వారు మూడు రోజుల వరకు నిరాకరించిరి. అనతరం క్రైస్తవుడైన అస్‌బఘ్ బిన్ అమర్ కల్బి నాయకుడు ఇస్లాం స్వీకరించెను. కావున హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ వెంటనే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు వివరములన్నియు వ్రాసి పింపిరి. ఆ నాయకుని కుమార్తె తమాజర్‌తో నువ్వు వివాహము చేసుకో. కావున హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ఆమెను వివాహమాడిరి. ఆమెతో కలిసి మదీనాకు చేరుకొనిరి. తమాజర్ తర్వాత ఉమ్మె అబూ సల్మాగా పేరు పొందిరి.

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్‌కు లభించిన మరొక భాగ్యమేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు వారి ఇమామత్‌లో నమాజ్ సలిపారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి మరోక గొప్ప భాగ్యమును అనుగ్రహించారు. నమాజ్ చదువించి మంచి పని చేశావు అని కొనియాడడమే కాకుండా, నేను నీ ఇమామత్‌లో నమాజ్ సలుపడం నీవు ఒక పుణ్యస్వభావుడవు అనుటకు ఒక నిదర్శనం అని కూడ తెల్పినారు. మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ జొహర్ నమాజ్‌కు ముందు చాలా పెద్ద పెద్ద నమాజ్‌లు చదువేవారు. అనగా నఫిల్ నమాజ్ చదువేవారు. అజాన్ వినడంతోనే వెంటనే నమాజ్ కొరకు వచ్చేవారు. మరొక కథనములో ఈ విధముగా గలదు: నేను అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్‌ను కానా కాబా వద్ద ప్రదక్షణాలు చేస్తూండగా, దుఆ చేస్తుండగా చూశాను. వారు ఇలా దుఆ చేసేవారు. ఓ అల్లాహ్! నన్ను మనోలోభితనం నుండి కాపాడుము.

హజ్రత్ ఉమర్ ఖలీఫాగా ఎన్నుకోబడిన సంవత్సరము వారు హజ్రత్ అబ్దుర్రహ్మాన్‌బిన్ ఔఫ్ గారిని హజ్ యాత్రీకులకు అమీర్‌గా నియమించారు. అబూ సల్మా బిన్ అబ్దుర్రహ్మాన్ గారు ఇలా తెలియజేశారు: ఒకసారి హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ తలలో పేల్లు ఉన్నాయని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఫిర్యాదు చేశారు. ఆపై ఓ రసూలుల్లాహ్! నేను పట్టు వస్త్రాలు ధరించుటకు మీరు నాకు అనుమతించగలరా? అని విన్నవించుకొనిరి. ఆ కాలంలో సాధరణముగా కాటన్ దుస్తువులు ధరించేవారు. ఏదో కారణం వలన తలలో పేల్లు పెరిగిపోయాయి. తలలో పుట్టి ఉండవచ్చును. బహుశా అంతము కాకపోవచ్చును. కావున వాటి నుండి కాపాడుకొనుటకు పట్టు వస్త్రాలు ధరించుటకు అనుమతిని కోరినారు. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మంచిది, ధరించుకొనుము అని అనుమతినిచ్చారు.

సఅద్ బిన్ ఇబ్రాహీం ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ఒకే వస్త్రమును కప్పుకొనేవారు. లేదా ఏదో ఒక సమయంలో వారు ఒకే వస్త్రమును కప్పుకొని ఉండడాన్ని చూసి ఉండవచ్చును. ఆ వస్త్రము నాలుగు వందల నుండి ఐదు వందల వరకు విలువ చేస్తుంది. అనగా పరిస్థితులు మెరుగు పడడం వలన విలువైన వస్త్రాలను ధరించేవారు. దేవుని అనుగ్రహాన్ని చూడండి. ప్రస్థానం చేయు సమయంలో వారి వద్ద ఏమియును లేకుండెను. కాని తరువాత కాలంలో విలువైన వస్త్రములను ధరించడం ప్రారంభించారు. అసంఖ్యామైన ఆస్తులను కూడ అల్లాహ్ తాలా వారి కొరకు కూడబెట్టెను.

హజ్రత్ అబూబకర్ అనారోగ్యముతో మృతి చెందు సమయంలో హజ్రత్ ఉమర్‌ను ఖలీఫాగా నియమించారు. హజ్రత్ అబూబకర్ గారు అలా సంకల్పించుకున్న సమయంలో హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్‌ను పిలిపించారు. ఆపై ఉమర్‌ను గూర్చి నీ అభిప్రాయమేమిటి? అని ప్రశ్నించారు. అందుకు హజ్రత్ అబ్దుర్రహ్మాన్‌బిన్ ఔఫ్ ఇలా సమాధానమిచ్చారు. ఓ ప్రవక్త యొక్క ఖలీఫా! వారు ఇతరుల కన్న మరియు మీ అభిప్రాయము కన్న గొప్పవారు. కాని వారి స్వభావం కఠినముగా ఉంటుంది.

మక్కా విజయం తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు కొన్ని బృందాలను ఏర్పాట్లు చేసి నలుదిక్కులలో ఉన్న వివిధ తెగలవారి వద్దకు పంపినారు. ఈ క్రమంలోనే హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ బృందంను కూడ బనూ జజీమా తెగ వైపు పంపారు. జజీమా తెగవారు మూర్ఖత్వపు కాలంలో హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారి తండ్రి అయినా ఔఫ్‌ను మరియు హజ్రత్‌ఖాలిద్ బిన్ వలీద్ గారి పిన్నాన అయినా ఫాఖిఅ బిన్ ముఘీరహ్‌ను హతమార్చారు. అక్కడ పొరపాటున హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ వలన వారి తెగకు చెందిన ఒక వ్యక్తి మృతి చెందాడు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయం తెలిసినప్పుడు అసంతృప్తిని వ్యక్త పరిచారు. ఆపై ఆ మృతుడికి పరిహారం కూడ చెల్లించారు. ఆ తెగ వారి నుండి హజ్రత్ ఖాలిద్ తీసుకవచ్చిన వాటికి వెల కట్టించారు. అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్‌కు హజ్రత్ ఖాలిద్ వలన జరిగిన పొరపాటు గురించి తెలిసింది. అప్పుడు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ హజ్రత్ ఖాలిద్‌తో అతడు నీ పిన్నాను హతమార్చినాడనే ఉద్దేశంతోనే నీవు అతనిని హతమార్చినావా? అని అడిగెను. అందుకు హజ్రత్ ఖాలిద్ కోపంతో అతడు నీ తండ్రిని కూడ హతమార్చినాడు కదా? అని అన్నాడు. ఆపై హజ్రత్ ఖాలిద్ నీవు ఈ వ్యవహారాన్ని పెంచుటకు వచ్చావా?. అనగా ఈ సందర్భము నుండి ప్రయోజనం పొందాలని చూస్తున్నావా?. నీవు మా కంటే ముందుగా ఇస్లాంను స్వీకరించావు. అనగా నీవు ప్రారంభములో విశ్వసించిన వారిలో ఒకడివి. అందుకే గొప్పుగా భావించుకుంటున్నావా?. ఆ ఉద్దేశంతోనే నన్ను మందలించుటకు వచ్చావా? అని మందలించెను. ఈ విషయం కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసింది. ఎందుకనగా హజ్రత్ ఖాలిద్ కొంచం కోపంగా, ఆవేశంగా మాట్లాడినాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయం తెలియగానే ఇలా అన్నారు. నా అనుచరులను వదిలివేయుము. ఎవరి చేతిలో నా ప్రాణాలు ఉన్నాయో ఆ దేవుని ప్రమాణం! ఒకవేళ మీలో ఎవరైన ఉహద్ పర్వతమునకు సమామైన బంగారమును ధాన ధర్మాలు చేసినను, నా అనుచరులు చేసిన కొద్ది పాటి ధాన ధర్మములకు సాటి రాలేదు. ఇంత గొప్ప స్థాయి వారిది. ప్రారంభకాలంలో అనుచరులు చేసిన త్యాగాలు అంత గొప్పవి. వాటితో పోటి పడడమే సాధ్యము కాదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్దుర్రహ్మాన్‌ను గూర్చి ఇలా తెల్పినారు: వారు ముసల్మానుల నాయకులకే నాయకుల వంటివారు. మరల ఇలా కూడ తెల్పినారు: అబ్దుర్రహ్మాన్ ఆకాశంలో కూడ న్యాసవంతుడే, ఈ భూలోకంలో కూడ న్యాసవంతుడే.

అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ఒకసారి స్పృహ తప్పి పడిపోవునంతగా అనారోగ్యానికి గురైనారు. వారి శ్రీమతి నోటి నుండి ఒక్కసారిగా అరుపులు వచ్చాయి. అనగా చాలా అనారోగ్యానికి గురైనారు. ఆ బాధ వలన వారి నోటి నుండి ఆ అరుపులు వెలుబడ్డాయి. మొత్తానికి ఆ తరువాత వారి ఆరోగ్యం కుదుట పడ్డాక, వారికి కొంత మేరకు ఉపశమనం లభించాకా వారిట్లు తెల్పినారు: నేను స్పృహ తప్పిన సమయంలో ఇద్దరు వ్యక్తులు నా వద్దకు వచ్చారు. ఆ సమయంలో నేను చూసిన దృశ్యంలో ఇద్దరు వ్యక్తులు నా వద్దకు వచ్చారు. పదండి! అందరి కన్న గొప్ప న్యాసవంతుని ముందు మీ వ్యవహారమును ప్రవేశపెట్టెదము. అంతలోనే ఆ ఇరువురు వ్యక్తులకు మరొక వ్యక్తి ఎదురుపడెను. మూడవ వ్యక్తి కలిసినాడు. వారితో ఇట్లన్నాడు: ఇతనిని తీసుకవెళ్ళకండి. ఎందుకనగా ఇతడు తల్లి గర్భంలో ఉన్న సమయంలో నుండే అదృష్టవంతుడు.

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారు స్వర్గ శుభవార్తను పొందిన పది మందిలో ఒకరు. వారికి స్వర్గపు శుభవార్తను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లమే ఇచ్చారు. అయినా కూడ వారిలో అల్లాహ్ తాలా పట్ల భయభక్తులు

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 02 JUL 2020 Issue No. 27.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

ఏ స్థాయిలో ఉండేవి అనగా వారు ఎల్లప్పుడు చింతనలోనే ఉండేవారు. హజ్రత్ ఉమ్మే సల్మా గారి నోటి వెంట ఈ విషయాన్ని వినగానే వెంటనే వారు అధిక మొత్తములో ధాన ధర్మాలు చేశారు.

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ ఇలా తెలియజేశారు. హజ్రత్ ఉమర్ సిరియా వైపు బయలుదేరి సుర్గ్ ప్రాంతానికి చేరుకున్నారు. సుర్గ్ అనునది సిరియా మరియు హిజాజ్ మధ్యలో ఉన్నటు వంటి తబూక్ లోయ ప్రాంతంలోని ఒక నగరం పేరు. అక్కడి చేరుకోగానే అక్కడ సైన్యపు అధ్యక్షుడైన హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జరహ్ మరియు వారి మిత్రులు కలిసారు. సిరియాలో మహామ్మారి ప్రభలిందని వారు హజ్రత్ ఉమర్‌కు తెలియజేశారు. అందుకు హజ్రత్ ఉమర్ ఈ విషయంలో సలహాలు సంప్రదింపులు జరిపిన తరువాత వారందరిని తీసుకొని తిరిగి వచ్చారు. హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రహ్ ఆ సమయంలో దైవ విధితము నుండి మీరు తప్పించుకోవడం సాధ్యమా? అని ప్రశ్నించెను. అందుకు హజ్రత్ ఉమర్ హజ్రత్ అబూ ఉబైదహ్‌తో ఇలా అన్నారు. ఓ అబూ ఉబైదహ్! ఒకవేళ నీ వద్ద ఒంటెలు ఉన్నచో వాటిని తీసుకొని నీవు రెండు భాగాలుగా ఉన్నటువంటి ఒక లోయలోకి తీసుకెళ్ళి ఒక భాగము గడ్డితో పచ్చదనముగా ఉండగా, మరో భాగము ఎండిపోయి ఉండగా, వాటిలో నీవు గడ్డితో పచ్చగా ఉన్నటు వంటి భాగాములో వాటిని మేపలేవా?. ఇది కూడ దైవ విధితమే. ఒకవేళ నీవు ఎండిపోయిన భాగంలో మేపినను అది కూడ దైవ విధితమే అవుతుంది. ఇప్పుడు అల్లాహ్ దైవ విధితము నీకు రెండు రకాల అవకాశాలను ఇచ్చింది. ఒకటి పచ్చదనం ఉండడం. ఇది కూడ దైవవిధితము. కథకుడు మరల ఇలా తెలిపెను. హజ్రత్ ఉమర్ వారికి ఈ విషయాలను నచ్చజెప్పసాగెను. ఇంతలోనే హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ అక్కడికి చేరుకున్నారు. తమ స్వంత పని వలన వారు ముందుగా అక్కడికి చేరుకోలేకుండిరి. వారు ఇలా అన్నారు. ఈ సమస్యకు నా వద్ద ఒక పరిష్కారం గలదు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ఇలా అన్నారు. మీరు అందరి నుండి సలహాలను సేకరిస్తున్నారు కదా. నా వద్ద ఈ విషయంలో ఒక పరిష్కారం గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పుచుండగా నేను విన్నాను. ఏ దేని ప్రాంతములో మహామ్మారి ప్రభలుతుందని నీకు తెలిసినచో మీరు అక్కడికి వెళ్ళకండి. ఒకవేళ నీవు ఉన్నటు వంటి ప్రాంతములో ఏదేని మహామ్మారి ప్రభలుచున్నచో నీవు అక్కడి నుండి తప్పించుకొని ఇతర ప్రాంతాలకు వెళ్ళకుము. ఏ ప్రాంతములో మహామ్మారి ప్రభలుతుందో ఆ ప్రాంతానికి వెళ్ళకూడదు. నీవు ఉన్నటు వంటి ప్రాంతములో ఏదేని మహామ్మారి వ్యాపిస్తున్నచో ఆ ప్రాంతాల నుండి ఇతర ప్రాంతాలకు వెళ్ళకూడదు. నీవు ఉన్నచోటనే ఉండుము. తద్వారా ఆ వ్యాధి గాని మహామ్మారి గాని ఇతర ప్రాంత ప్రజలకు సోకకుండా జాగ్రతలు తీసుకో.

నేడు ప్రపంచము ఈ ఆదేశమును లాక్‌డౌన్ వేళలో పాటిస్తున్నది. సమయానికి లాక్‌డౌన్ ప్రకటించిన దేశాలలో ఈ మహామ్మారిని అదుపు చేయుటలో సఫలీకృతులైనారు. అదుపు చేయుటలో విజయం సాధించారు. వ్యాధిని నిలువరించ గలిగారు. ఏ ఏ దేశాలలో సమయానికి లాక్‌డౌన్ పాటించకుండా, నిర్లక్ష్యం వహించిన దేశాలలో ఈ మహామ్మారి ప్రభలుతూనే ఉంది. మొత్తానికి ఇదొక ప్రాథమిక సూత్రం. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రారంభకాలంలోనే తమ అనుచరులకు బోధించారు. ఇందుకు హజ్రత్ ఉమర్ అల్లాహ్ తాలా స్తోత్రములను పలుకుతూ తిరుగు ప్రయాణం చేశారు.

బుఖారిలో మరొక కథనము ఈవిధముగా గలదు: హజ్రత్ ఉమర్ నమాజ్ చదువించుటకు నిలబడి అల్లాహ్ అక్బర్ అని పలికిన కొద్ది సేపటికే వారిపై హత్యాఉదాంతంతో కూడిన దాడి జరిగింది. ఆ గాయాల స్థితిలోనే హజ్రత్ ఉమర్ హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారి చేయి పట్టుకున్నారు. ఆ సమయంలో వారు సమీపంలో ఉన్నారు. ఆపై వారిని ఇమామత్ కొరకు ముందుగా పంపినారు. ఆ సమయంలో హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ చాలా చిన్నపాటి నమాజ్‌ను చదువించారు.

హజ్రత్ ఉమర్ గాయపడినప్పుడు ఇక వారికి కొన్ని రోజుల గడువే మిగిలిందనే విషయాన్ని వారు గ్రహించారు. కావున వారు ఆరుగురు వ్యక్తులను గూర్చి ఒక వసియ్యత్ చేశారు. వారు తమలో ఒకరిని ఖలీఫాగా ఎన్నుకోవాలి. ఆ ఆరుగురు వ్యక్తులు ఈ విధముగా గలరు. హజ్రత్ ఉస్మాన్ , హజ్రత్ అలీ, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్, హజ్రత్ సఅద్ బిన్ వఖాస్, హజ్రత్ జుబైర్, హజ్రత్ తల్హా వీటితో పాటు అబ్దుల్లాహ్ బిన్ ఉమర్‌ను కూడ సలహాల సంఘంలో సభ్యునిగా ప్రకటించారు. కాని వారికి ఖిలాఫత్ విషయంలో ఎలాంటి హక్కు ఉండదని కూడ తేల్చి చెప్పారు. వీరందరు మూడు రోజులలోనే ఖలీఫాను ఎన్నుకోవాలని వసియ్యత్ చేశారు. ఆ మూడు రోజుల కొరకు హజ్రత్ సొహైబ్‌ను నమాజ్ చదువించుటకు నియమించారు. సలహాలు మరియు పర్యవేక్షన వంటి బాధ్యతలను మిఖ్దాద్ బిన్ అస్వద్‌కు అప్పగించారు. ఆపై వారందరిని ఒక చోట త్వరగా ఏకమయ్యేందుకు ఒత్తిడి చేయాలని, ఆపై స్వయముగా ఖడ్గము చేత పట్టుకొని సలహా సమయంలో ద్వారము వద్ద కాపల కాయమని కూడ సూచించారు. ఎవరినైతే అధికులు ఎన్నుకుంటారో వారిబైఅత్ మిగిలిన ప్రజలు చేయాలి. ఒకవేళ ఎవరైన వ్యతిరేకించినచో వారిని హతమార్చాలి. ఒకవేళ ఇరువైపు ముగ్గురు ముగ్గురు వచ్చినచో అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ఎవరిని బలపర్చునో వారిని ఖలీఫాగా ఎన్నుకోబడును. ఒకవేళ ఈ తీర్మాణంను అంగీకరించనిచో హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్‌ఔఫ్‌గారు ఎటువైపు ఉండునో వారిలో నుండి ఒకరిని ఖలీఫాగా ఎన్నుకోవాలి. అప్పుడు మిగిలిన అధికారాలన్ని హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్‌కే అప్పగించారు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ మూడు రోజుల వరకు మదీనాలోని ప్రతి ఇంటికి వెళ్ళారు. మీరు ఎవరిని ఖలీఫాగా స్వీకరిస్తారు అని స్త్రీ, పురుషుల నుండి అభిప్రాయాలను సేకరించారు. అందరు హజ్రత్ ఉస్మాన్ గారి ఖిలాఫత్ తమకు ఆమోదయోగ్యమని అభిప్రాయాన్ని వెల్లడించారు. ఫలితముగా హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారు కూడ హజ్రత్ ఉస్మాన్ గారినే బలపర్చినారు. అలా వారు ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు.

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారి జీవితాన్ని గూర్చి, వారి సత్కార్యములను గూర్చి, వారి జీవన శైలిని గూర్చి కొంత భాగం మిగిలి యున్నది. ఇన్షా అల్లాహ్ తదుపరి జుమాలో ప్రస్తావించెను.

## ఉపదేశము : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

**" మీరు నా ఈ మాటలను బహుశ ఎక్కడా విను భాగ్యము లేని ఒక వ్యక్తి వాగ్మూలాలుగా భావించి, ఆదర్శప్రాయముగా నిలుచునట్లుగా వాటిని ఆచరించుము......... ఒకవేళ మీరు ఇలా నడుచుకోలేక పోవుచున్నచో, ఆచరించలేక పోవుచున్నచో ఈ జమాఅత్‌లో చేరడం వెనుక ఉన్న మీ ఉద్దేశం ఏమిటో నాకు తెల్పండి?. నేను చాటు మాటు మార్పును ఆశించడం లేదు. బహిర్గతమైన మార్పును ఆశిస్తున్నాను." (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 125)**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz